17 వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 24 నవంబర్ 2023 | పేజీలు : 14

## పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్23): పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.గురువారం ఆయన వికారాబాద్ పట్టణ ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై అదర్ ప్రిసైడింగ్ అధికారులకు (ఓపిఓ) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మిగతా 3లో

## మహేశ్వరంలో సబిత...

# విజయం ఖాయం





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) : ఉదయం నుంచే కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా మీ సబితమ్మ కోసం భారీ సంఖ్యలో ఇంతదూరం వచ్చి ఆమెకు మద్దతు తెలుపుతున్నారంటేనే... అర్థమైంది. సబితమ్మ విజయం ఖాయమైపోయిందని, ఇక మీరంతా భారీ మెజార్టీ సాధించేందుకు కష్టపడండి.అని గురువారం నాడు మహేశ్వరంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అన్నారు. మహేశ్వరం అభివృద్ధి తప్పా మరో వ్యాపకం లేని మనిషి సబిత. అలాంటి వ్యక్తిని దూరం చేసుకోవద్దు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 12 దాటేదాక నియోజకవర్గంలోనే తిరుగుతూ ప్రజల సమస్యలను తీర్చే ఇలాంటి ఎమ్మెల్యేను నేను ఇప్పటివరకు ఎక్కడా చూడ లేదని కేసీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు.

***సబితకు దండం పెట్టాలె***

ఒక సందర్భం నాకు బాగా గుర్తుంది. బడంగ్‌పేట్, జల్‌పల్లి, మీర్‌పేట, తుక్కుగూడ. ఇక్కడ ఓ పెద్ద క్రిటికల్ సమస్య ఉండేది. చెరువులు బాగానే ఉన్నాయి. వర్షాలు పడితే చాలు లోతట్టు ప్రాంతానికి భారీగా వరద నీళ్లు వచ్చేవి. చెరువులు నిండినాక నీళ్లు వదిలితే కింద ఉన్న నివాసాలు కొట్టుకుపోతయి. విడువకపోతే మీదఉన్న కాలనీలు మునిగిపోతాయి. ఇగ చూడు తంట ఎట్లుంటదో. ముందు నొయ్యి - వెనుక గొయ్యి అన్నట్లుండె. రెండు, మూడేండ్ల కింద భయంకరమైన వర్షాలు పడుతున్నాయి. ఆమె స్వయంగా అక్కడ తిరిగి, ఆ ఫోటోలు, వీడియోలు తనకు చూపించి, ఈ సమస్య పరిష్కారం కావాలని చెప్పారు. మున్సిపల్ మినిస్టర్, సబిత, నేను అందరం కూర్చొని నిర్ణయం చేసి సిటీ, సబర్బన్ ఏరియాలో ఈ నాలాల సమస్య ఉందని చెప్పి, సబిత పుణ్యామా అని హైదరాబాద్ నగరానికి రూ.1000 కోట్లు మంజూరు చేసి నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ తీసుకున్నాం. ఇక ఇప్పుడు మీ దగ్గర ఆ ప్రాబ్లం పోయింది. ఆ కాలనీల వారంత సబితకు దండం పెట్టాలని కోరతున్నా. వరద ముప్పు లేదు. కొట్టుకుపోయే పరిస్థితి లేదు. పెద్ద సమస్య మిగతా 2లో

- భారీ మెజార్టీ కోసమే మీరు కష్టపడండి
- రోజుకు 18 గంటలు మీకోసమే పనిచేసే నాయకురాలు
- మహేశ్వరం అభివృద్ధి తప్పా మరో వ్యాపకం లేని మనిషి
- ఆలోచించే ఓటు వేస్తే మీ భవిష్యత్తు బాగుంటుంది
- సబిత పుణ్యామా అని నాలాల అభివృద్ధి కోసం హైదరాబాద్‌కు రూ.1000 కోట్లు మంజూరు
- ఇప్పుడు సమస్యలు లేని మున్సిపాలిటీలుగా మారాయి
- ఆమె పోరాటంతోనే మెడికల్ కాలేజీకి అనుబంధంగా 500 పడకల ఆస్పత్రి

# 'మీతో నేను'తో మీ మధ్యనే ఉన్నా..



- ▶▶ మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించండి
- ▶▶ ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ బీఆర్ఎస్
- ▶▶ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): గత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అన్నో అవస్థలు పడ్డారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వ ఆధికా రంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రూపురేకలు మార్చారని వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ అన్నారు. మిగతా 3లో

# మహేశ్వరంలో సబిత విజయం ఖాయం






మొదటిపేజీ తరువాయి... తీరిపోయింది. ఆ చెరువులను, నాలాలను సుందరీకరణ చేసి అద్భుతంగా తీర్చిదిద్దారు. అలాంటి క్రిటికల్ ఇష్యూను పరిష్కరాం చేశారు సబిత. ఈ విష యాన్ని మరిచిపోవద్దు అని కేసీఆర్ కోరారు.

*తాగునీటి సమస్యను కూడా సబిత తీర్చారు*

మొదటిది ముంపు సమస్య. అది పరిష్కారం అయింది. ఇక రెండోది తాగునీటి సమస్య. పేరుకు హైదరాబాద్.. కానీ తాగునీటికి చాలా సమస్య ఉండేది. కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం ప్రాంతాల్లో మొత్తం క్రటికల్ ప్రాబ్లం ఉండేది. పైపులైన్ వేసి దాన్ని నివారించాలని చెప్పి రూ. 670 కోట్లతో శివారు నగరాలకు మంచినీళ్లు తీసుకొచ్చి బాధలు తీర్చాం. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ప్రత్యేక పైపు లైన్ వస్తుంది. అది పూర్తయితే శాశ్వతంగా మంచి నీటి బాధలు తీరుతాయి. అని కేసీఆర్ తెలిపారు.

*సబిత పోరాటంతోనే మెడికల్ కాలేజీ*

కందుకూరుకు మెడికల్ కాలేజీ వచ్చిదంటే సబిత పోరాటమే కారణం. పట్టుబట్టి మెడికల్ కాలేజీ తెప్పించుకున్నారామె. మెడికల్ కాలేజీకి అనుంబధంగా 500 పడకల ఆస్పత్రి రాబోతోంది. స్థానికంగా ఉన్న వారికి ఇది ఎంతో ఉపయోగం. పారామెడికల్, నర్సింగ్ కాలేజీలు వస్తాయి. కందుకూరు మంచి హబ్‌గా మారబోతోంది. మెట్రో రైలు కందుకూరు దాకా రావాలని కేబినెట్ మీటింగ్‌లో పోరాటం చేశారు. తుక్కుగూడ ప్రాంతంలో 52 కొత్త పరిశ్రమలు వచ్చాయి. జిల్లా కలెక్టరేట్ సమీపంలోనే ఉంది. ఫ్యాక్స్ కాన్ ఇండస్ట్రీ వచ్చింది. లక్ష మంది పిల్లలకు ఉద్యో గాలు వస్తాయి. చైనాలో ఉన్న పెద్ద కంపెనీ మూసుకుని ఇక్కడి కొస్తం కొంత జాగా ఇవ్వండని అంటున్నారు. అది ఆల్‌మోస్ట్ ఫైనల్ అయిపోతోంది. దీంతో 2–3 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. అని కేసీఆర్ పేర్కొన్నారు.

*పద్ధతిగా ఉంటూ అభివృద్ధి చేస్తున్నారు*

మీ మౌలిక వసతులు, తాగునీరు, రోడ్ల అభివృద్ధి గురించి ఆమెపడే తపన మామూలుగా ఉండదు. ఆమె మంత్రి అనుకోదు. మహేశ్వరం నుంచి సామాన్య కార్యకర్త అనుకుంటది. ఆమెకు ఇసుమంత కూడా గర్వం ఉండదు. చాలా హుందాగా, పద్ధతిగా ఉంటూ బ్రహ్మాండంగా అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తారు.

*ఇలాంటి ఎమ్మెల్యేను నేను ఇప్పటి వరకు చూడలేదు*

ఎడ్యుకేషన్ మంత్రిగా ఉండి కూడా తానే గర్వానికి పోయి మంజూరు చేసుకోలేదు. పద్ధతిగా ఉంటూ నన్ను కోరితే లా, డిగ్రీ, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేశాం. ఇంత పట్టింపుతో పని చేసే ఎమ్మెల్యేను నేను ఇంత వరకు ఎక్కడ చూడలేను. ఇంత మంచి పనులు చేశారు. ఇవాళ ఎవడో వచ్చి ఏదో చెప్త డు. రకరకాల మాటలు చెప్తారు. అలాంటి వారి మాటలు నమ్మొద్దని ఓటర్లను కేసీఆర్ విజప్తి చేశారు.

*10–హెచ్‌పీ మోటార్లు పెడితే.. ట్రాన్స్‌ఫార్మర్లుంటాయా*

బావుల వద్ద రైతులు 10 హెచ్‌పీ మోటార్లు పెడితే.. ట్రాన్స్‌ఫార్మర్లు పటాకులు పేలినట్లు పేలుతాయి.. సబ్ స్టేషన్లు కూడా పేలిపోతాయని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లు మాట్లాడే మాటలకు అర్థం పర్థం లేకుండా పోయిందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముందు సంక్షేమం చూసాం. అనంతరం రైతులు బాగుపడాలని చెప్పి, వ్యవసాయ స్థిరికరణ కోసం ప్లాన్ చేసుకున్నాం. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల కూడా మీకు వస్తది. 24 గంటలు ఉత్తమమైన కరెంట్ ఇస్తున్నాం. రైతుబంధు పుట్టించిందే బీఆర్ఎస్ గవర్నమెంట్. రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇస్తున్నాం. పండించిన ధాన్యం అంతా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నాం. బ్యాంకులకు డబ్బులు వస్తున్నాయి. దాంతో రైతుల ముఖాలు కళకళలాడుతున్నాయి. ఇందో పది పదిహేను ఏండ్లు ఇస్తే రైతులకు ఆ తర్వాత పెట్టుబడి ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆ తర్వాత సొంత పెట్టుబడితో బ్రహ్మాండంగా వ్యవసాయం చేసుకుంటారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

*ఆలోచించే ఓటేస్తేనే భవిష్యత్‌కు బాగుంటుంది*

అన్నింటికన్న డేంజర్‌గా ఇంకోటి మాట్లాడుతున్నారు. ధరణి తీసి బంగాళాఖాతంలో పడేసి భూమాతను తెస్తారంటా.. అది భూమతానా..? భూమేతనా..? రైతుల భూములు అన్యాక్రాంతం కావొద్దని, పకడ్బందీగా వ్యవహారం చేశాం. నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్, నిమిషాల్లోనే మ్యుటేషన్ అయిపోతుంది. ఆన్ ది స్పాట్ పట్టా చేతికి వస్తుంది. ఇక ధరణి ద్వారా రైతుబంధు నేరుగా మీ ఖాతాలోకి వస్తుంది. మరి ధరణి బంద్ చేస్తే రైతు బంధు ఎలా వస్తది. పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని భట్టి విక్రమార్క అంటున్నారు. మళ్లీ పైరవీకారులను తీసుకొచ్చే పనిలో ఉన్నారు. ఇవాళ లంచం ఇవ్వకుండా, ఎలాంటి దరఖాస్తు పెట్టకుండా నేరుగా మీ వ్యవసాయానికి పెట్టుబడి వస్తుంది. ఆలోచించి నిర్ణయం చేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటది. ఆలోచించి ఓటు వేయకపోతే పదేండ్ల నుంచి పడ్డ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరులా తయారువుతుంది. ఆలోచించే ఓటేస్తే భవిష్యత్‌కు మంచి బాటలు పడుతాయి. లేదంటే ఇబ్బందులు ఏర్పడుతాయి అని కేసీఆర్ పేర్కొన్నారు.

## రైతులు, మహిళల శ్రేయస్సే లక్ష్యంగా 6 గ్యారంటీ పథకాలు : కె.ఎం. ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : రైతులు, మహిళల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారని, ఆరు పథకాలకు అపూర్వ స్పందన లభిస్తోందని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు కె.ఎం. ప్రతాప్ అన్నారు. గురువారం శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచార సామాగ్రితో కూడిన కిట్ బ్యాగ్లను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు కె.ఎం. ప్రతాప్ బూత్ల వారీగా 132 జీడిమెట్ల డివిజన్ కో ఆర్డినేటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో డెలిగేట్స్ ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎన్నికల ప్రచారం ఎలా చేయాలో డెలిగేట్లకు దిశా నిర్దేశం చేశారు. అందరూ సమిష్టిగా కృాఎషిచేసి పార్టీ విజయం కోసం పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్ సురేష్ కుమార్ మండా జన్మదిన వేడుకలు

కాప్రా మేజర్ న్యూస్ : ప్రముఖ వ్యాపార వేత్త,లయన్ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లయన్ బొజ్జ రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు కమలా నగర్ అసోసియేషన్ సభ్యులు, మరియు సంఘసేవకులు పలువురు వక్తలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో కెసిఆర్ సంక్షేమ పథకాలు అందని గడపలేదు

**-పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ కార్యక్రమాలు -ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తో ముంపు సమస్యకు పరిష్కారం -ప్రజా ఆశీర్వాద సభలో సబితా ఇంద్రారెడ్డి**






రంగారెడ్డి/ జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమం అందని గడప లేదని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఒక్క జూనియర్ కళాశాల లేని చోట ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో 9 జూనియర్ కళాశాలలు,గురుకుల విద్యాలయాలు,3 డిగ్రీ కళాశాలలు,పాలిటెక్నిక్,డైట్, న్యాయ,కళాశాలతో పాటు, మెడికల్ కళాశాల,ఆస్పత్రి ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.పార్టీలతో సంభంధం లేకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది,ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు..నాలుగున్నర సంవత్సరాలలలో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసుకున్నాం.ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ తో ముంపు సమస్యకు పరిష్కారం చూపగలిగినట్లు,రోడ్లు వేసుకొని,చెరువుల సుందరికరించి, అర్బన్ ఫారెస్ట్ లు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీల అభివృద్ధి కి వేయి కోట్లతో బాటలు వేసుకున్నాం.మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాబోతున్నారని,30 వ తేదీన జరిగే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఆశీర్వదించి మళ్ళీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని,మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

# బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు..!

**నిత్యం ప్రజా సేవలో ఉన్నా తోకల శ్రీనివాస్ రెడ్డిని ఆదరించండి శీలం తిరుపతిరెడ్డి**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 23):వ్యతిరేక పాలనకు పాల్పడిన భారాసకు విముక్తి కల్పించి ప్రజా సంక్షేమం కోరే భాజపాను ఈ ఎన్నికల్లో ఆదరించాలని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ప్రజలను కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి గగన్ పహాడ్ పరిసర బస్తీలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...భారాస, కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారు.పదేళ్లుగా అవకాశం ఇస్తే ఏం చేశారని వారిని ప్రశ్నించాలి.ప్రజల జీవితాలు మన బిడ్డల భవిష్యత్తుతో చెలగాటం ఆడడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.ఇప్పుడు కూడా బీఆర్ఎస్ కు ఓట్లు వేస్తే రాజేంద్రనగర్ అన్ని రంగాల్లో వెనకబడి పోతుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అబద్ధాలు చెప్పడంలో ఆరితేరారని.. అలాంటి వ్యక్తిని ఓడిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. భారాస నియంత పాలనకు చరమగీతం పాడాలని సూచించారు.పదేళ్ల కాలంలో కేసీఆర్ మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందని అన్నారు. ఈసారి ప్రజలంతా కేసీఆర్‌ను గద్దె దించాలని చూస్తున్నారని.. ఆ స్థానంలో భాజపాను గెలిపించుకోవాలని కోరారు. టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం, అవినీతి అక్రమాలలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం, అవినీతి అక్రమాలలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. భాజపా అధికారంలోకి వస్తే పంటలకు గిట్టుబాటు ధర, ఆయుష్మాన్ భారత్, నాణ్యమైన ఉచిత విద్య, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.రాజేంద్రనగర్ అసెంబ్లీకి భాజపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని, కమలం గుర్తుకు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్‌ను ఆదరించి కర్ణాటకలో మోసపోయామని రైతులు తెలంగాణలో ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు.అటువంటి వారిని మనం అభ్యర్థిద్దామా..? ఒకసారి ఆలోచించాలన్నారు. మోడీ నాయకత్వంలో అవినీతి రహిత పాలన కుటుంబ నేపథ్యం లేని పరిపాలన బీజేపీ దేశానికి అందిస్తుందన్నారు.సకల జనుల సౌభాగ్యం బీజేపీ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిద్దాం అనే సంకల్పంతో ముందుకెళ్తున్నా మన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం యువకుల్లారా భారాసను ఓడించి.. సత్తా చాటండి అని పిలుపు నిచ్చారు.ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశాభి వృద్ధికి, ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని , అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే భాజపా అధికారంలోకి రావాలని అన్నారు.కేంద్రంలో మోదీ ప్రభుత్వం కుల,మతభేదాలు లేకుండా సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ నినాదంతో ముందుకు సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి,బి.శ్రీనివాస్, రాములు, నందు, నాగేష్, కృష్ణ,సూరెడ్డి సాయి కృష్ణారెడ్డి,రాఘవేందర్,చరణ్ వినయ్ రెడ్డి,నరేందర్, జె.వినయ్,వేణు,నరేష్,ప్రేమ్ విజయ్, ఆనంద్,గణేష్, ఎల్లయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ‘మీతో నేను’తో మీ మధ్యనే ఉన్నా..

## ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్

మొదటిపేజీ తరువాయి...



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్.

గురువారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హాజరైనారు. ఈ సభకు వికారాబాద్ నియోజకవర్గ నలమూలల నుండి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... గత ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గద్వాల్ జోన్ నుండి చార్మినార్ జోన్‌లో కలిపారని గుర్తు చేశారు. దాని ఫలితంగానే వికారాబాద్ జిల్లాకు 47 సబ్ ఇన్స్‌స్పెక్టర్లు పోలీస్ ఉద్యోగాలు సంపాదించారని అన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా పిలువబడే వికారాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకుండే అని ఈ విషయం సీఎం కేసీఆర్‌కు విన్నవించగా వికారాబాద్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేశారని అన్నారు. అంతేకాకుండా 253 కోట్లతో మెడికల్ కళాశాల, 15 కోట్లతో ఆయుష్ ఆసుపత్రి, 50 పడకల ఆసుపత్రి, డయాలసిస్ కేంద్రం, వికారాబాద్ పట్టణంలో ప్రమాదకరంగా ఉన్నందున కొత్త బ్రిడ్జి కోసం రూ.95 కోట్లు, వికారాబాద్ మున్సిపల్‌కు 65 కోట్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అదేవిధంగా వికారాబాద్‌కు రింగ్ రోడ్డు అవసరం ఉందని, అనంతగిరిని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ధారూర్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోమిన్‌పేట్‌లో మైనార్టీ జూనియర్ కళాశాల, వికారాబాద్‌లో గిరిజన సోదరులకు గిరిజన గురుకుల పాఠశాల, క్రిష్టియన్‌లకు స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. అదేవిధంగా మిషన్ భగరిథ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు అందించడంలో విజయవంతం అయ్యామని, త్వరలో పాలమూరు రంగారెడ్డి ఇరిగేషన్‌తో సాగు నీరు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. తమ గెలిచిన రోజు నుండి ప్రజల మధ్యనే ఉన్నానని వికారాబాద్ నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి, తాండాకు తీరిగానని తెలిపారు. మీతో నేను కార్యక్రమంతో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో ఎన్నికల తమని ఓటు వేసి ఆశీర్వదించారని మరోసారి కూడా ఓటు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నానని ప్రజలను కోరారు. తము సాధ్యమైనంత వరకు అభివృద్ధి చేసుకోవడం జరిగిందని.. ఇంకా అభివృద్ధి చేసుకోవాల్సి చాలా ఉందని తము గెలిచిన వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామి ఇచ్చారు.

**ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్**

**★ వేలాదిగా తరలివచ్చిన జనం**

వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ ఆద్వర్యంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం అయ్యింది. గురువారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హాజరైనారు. సీఎం రాకతో వికారాబాద్ నియోజకవర్గంలోని దారూర్, కోట్‌పల్లి, బంట్వారం, మర్పల్లి, మోమిన్‌పేట్, వికారాబాద్ మండలాలకు చెందిన ప్రజలు వేలాదిగా బహిరంగ సభకు హారైనారు. దీంతో గ్రౌండ్ మొత్తం ప్రజలకు కిక్కిరిసిపోయింది. సీఎం కేసీఆర్ ప్రసంగం వినడానికి ప్రజలు ఆసక్తిగా సభ ప్రాంగణానికి చేరుకొని కేసీఆర్‌ని ప్రత్యక్షంగా చూసి ఆయన ప్రసంగాన్ని విన్నారు. బీఆర్ఎస్ డీజే పాటలతో సభ అంతా మోరుమ్రోగింది. ప్రజలు డీజే పాటలకు చిందులు వేసి సందడి చేశారు. ఈ సభకు ప్రజలు తండోపతండాలుగా తరలిరావడంతో సభ సక్సెస్ అయినట్లు బీఆర్ఎస్ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్యే ఆనంద్ గెలువడం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

మొదటిపేజీ తరువాయి...



జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి శిక్షణ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా ఏపిఓలకు ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ విధానంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని ఆయన కోరారు. ఎలాంటి చిన్న తప్పు జరిగిన అందరూ బాధ్యులవుతారని రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. మాక్ పోలింగ్ ప్రక్రియ చాలా ప్రాముఖ్యతతో కూడినదని మాక్ పోల్ జరిగిన తర్వాత నిర్వహించిన అన్ని క్లియర్ చేసి పోలింగ్ ను చేపట్టాలని సూచించారు. నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఎన్నికల పరిశీలకులు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ముందుగా మెరీనాట్ స్కూల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్న ఈవీఎం కమిషనింగ్ ను కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ, డిహెచ్ఎస్ఓ చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్తయ్య తదితరులు ఉన్నారు.

## పీర్జాదీగూడ మేయర్ వెంకట్ రెడ్డిపై

# ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 23): పీర్జాదీగూడ కాంగ్రెస్ పార్టీ నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై మేడిపల్లి పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే గత ఆదివారం నాడు పీర్జాదీగూడ నగర పరిధిలోని ఏవీ ఇన్ఫో ప్రైడ్ లోని 207ఎ ప్లాట్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నగదు డంపు చేశారనే విశ్వసనీయ సమాచారంతో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అతని అనుచరులు సాయి జగన్, వెంకటేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జావీద్ లు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారాని శ్రీలత బద్రూ నాయక్ అదే రోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు పై ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బంగారు భవిష్యత్తు

## – కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 23) : విద్యార్థుల పోరాటాలతో ఏర్పడ్డ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి, పోచారం, అన్నోజిగూడ, యంనంపేట్ గ్రామాలలో ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్‌లతో కలసి గురువారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ధర్మం వైపు నిలుచున్నదని ప్రజలు గమనించి ఓటేయాలని కోరారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ముస్లీం సోదరులకు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లు తప్ప, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తాను అన్న 12 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మాదిరిగా ఇండ్లు కట్టిస్తామని అన్నారు. ఆటో కార్మికులకు ఏడాదికి 12వేలు ఇచ్చి అండగా ఉంటామని, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన అడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామని, కేజీ టూ పీజీ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళుగా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని, ప్రచారాలు తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు. ఎవరుఎన్ని జిమ్మిక్కులు చేసిన రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రతి ఒక్కరు చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం కల్పిస్తే నియోజవర్గాని అభివృద్ధి చేసి చూపుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటివద్దే ఓటు నమోదు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23): రాష్ట్రంలో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నూతనంగా తీసుకువచ్చిన 80 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద ఓటు వేసుకునే అవకాశం కల్పించారు. దానిలో భాగంగానే గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని 5గురు ఇంటి వద్ద తమ ఓటు హక్కును బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో సాలేటి నర్సమ్మ (86) తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. పోలింగ్ కార్యక్రమాన్ని పూర్తి పోలీస్ బందోబస్తు మధ్య పారదర్శకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు శ్రీనివాస్, పురందాస్, మహేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి టీచర్ పద్మమ్మ, ఆశ సునీత, తదితరులు పాల్గొన్నారు.



**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

Name of Election: **LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **83 - KALWAKURTHY**

**I KASIREDDY NARAYAN REDDY**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w. 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.06.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY, (INC) Candidate.

# తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతుంది..

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి..కేంద్ర మంత్రి పీయూష్ గోయల్




రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 23):దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ హవా కొనసాగుతుందని, తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని కేంద్ర వాణిజ్య మంత్రి పియుష్ గోయల్ ధీమావ్యక్తం చేశారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తన ప్రచారంలో జోష్ పెంచింది.బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను ప్రచారకులుగా నియమించింది. ఇందులో భాగంగా గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పరపల్లిలోని మంత్ర మాల్ హాల్ లో వ్యాపారవేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు,మధ్యప్రదేశ్ బిజెపి ఇన్చార్జి మురళీధర్ రావుతో కలిసి కేంద్ర మంత్రి పియుష్ గోయల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ కుటుంబం కబంద హస్తాల్లో బందీ అయిన తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.సుపరిపాలన బీజేపీ ద్వారానే సాధ్యమన్నారు.తెలంగాణలో కేసీఆర్ అవినీతి ప్రభుత్వం నడుస్తోందని పీయూష్ గోయల్ ఆరోపించారు.సమాజాన్ని విభజించి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.తెలంగాణలో తనకే అధికారం ఉందని, అవినీతి, దొరల ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ ప్రజలు చాలా తెలివైనవాళ్లు..ఆయన ఉచ్చులో పడరు..ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణంలో కేసీఆర్ కుటుంబ పాత్ర అందరికీ తెలిసిందే అన్నారు.అవినీతి ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడాన్ని తెలంగాణ ప్రజలు తప్పు చేయరని నేను భావిస్తున్నాను అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతుంది..అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ కుటుంబ పాలనకు సమయం ముగిసింది.తెలంగాణ ప్రజలు ఆ పార్టీని ఒడించబోతున్నారన్నారు.కేసీఆర్ విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డాడిని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టలను నాణ్యత లేకుండా నిర్మించారని విమర్శించారు.తెలంగాణలో బీజేపీ యేతర ప్రభుత్వం ఉన్నప్పటికీ ప్రధాని మోడీ ఈ రాష్ట్ర అభివృద్ధికి సహకరించారన్నారు.మోడీ హయాంలో విదేశీ మారకం విలువ రికార్డ్ స్థాయిలో పెరిగిందని కీర్తించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తాము అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ముస్లిం రిజర్వేషన్లపై ఓవైసీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలీదని' ఎద్దేవా చేశారు.తెలంగాణ సమాజం ఆయన మాటలు నమ్మే పరిస్తితిలో లేదన్నారు.మరిన్ని అభివృద్ధి పనులను చేసేందుకు బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి అధికారం ఇస్తే మరింత అభివృద్ధితో పాటూ సంక్షేమాన్ని అమలు చేస్తామన్నారు.బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్,జిల్లా బిజెపి నాయకులు వై.శ్రీధర్, కొమురయ్య,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే డబుల్ బెడ్ రూం ఇళ్లు

- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి
- హామిలను అమలు చేయని బిఆర్ఎస్‌ను ఓడించండి
- ఆదరించండి అభివృద్ధి చూపిస్తాం





మహేశ్వరం,మేజర్‌న్యూస్( నవంబరు23): కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే తెలంగాణ రాష్ట్రంలో రెండు పడకల ఇళ్లు నిర్మించారని ఆంధ్ర ప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి అన్నారు.గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్ కే పురంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ దళితుడుని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి కెసిఆర్ మాట తప్పారని గుర్తు చేశారు. దళితబంధు పథకంలో అవినీతి జరుగుతోందని స్వయంగా కెసిఆర్ ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు అనేది అవసరం అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారాయన్నారు.మోసపూరిత వాగ్ధానాలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఇక్కడ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ మాట తప్పారు. టీఎస్పీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, అదే కార్యాలయం ద్వారా పేపర్ లీక్ అవడంతో అభ్యర్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు అని దగ్గుబాటి పురంధేశ్వరి మండిపడ్డారు.★ బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. ఆదరించండి అభివృద్ధి చేస్తామని బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటేనన్ని అన్నారు.అభివృద్ధి పేరుతో దళితుల, పేదల భూములను లాక్కోవడం దుర్మార్గమని తెలిపారు.వందల వేల ఎకరాలు కబ్జా చేసుకున్న బీఆర్ఎస్ లీడర్ల, భూ బకాసూరుల భూములు స్వాధీనం చేసుకునే దమ్ము లేదా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఓ దమ్మో యని,మేడ్చల్ నుండి వలస వచ్చి పోటీ చేస్తున్నడని,బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలిద్దరూ కాంగ్రెస్ నుండి వచ్చిన వలసపక్షులేనాని అన్నారు.మీకు అండగా ఉంటూ బీఆర్ఎస్ అరాచకాలపై, ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతున్నదని అన్నారు.వలస పక్షులను ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని తెలంగాణ సమాజానికి చేతులెత్తి వేడుకుంటున్నామాని తెలిపారు.వీటిపై ప్రశ్నిస్తున్న బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నరు. గణేష్ మండపాలు పెడితే పోలీసులతో కేసులు పెడుతున్నరు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి చేస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నరని అన్నారు.నందనవనం కాలనీలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేస్తే పట్టించుకోరని తెలిపారు.తెలంగాణ ప్రజలు ఇంకా మౌనంగా ఉంటే రేపు బొట్టు పెట్టుకని, కంకణం కట్టుకుని కూడా తిరగలేరని ,మీ ఇండ్లమీదకొచ్చి దాడులు చేస్తరని అన్నారు.మీ ఆస్తులను లాక్కొంటరని గల్లీకో ఖాసీం రజ్వీ పుట్టకొస్తడని అన్నారు.. అందుకే బీఆర్ఎస్ ను బొందపెట్టాలి. బీజేపీని గెలిపించి రామరాజ్యం తెచ్చుకుందామాని తెలిపారుబీజేపీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇండ్లిస్తా,ఉచిత విద్య, వైద్యం అందిస్తాం. ఆరోగ్య బీమా, ఫసల్ బీమా సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒక అవకాశం ఇవ్వండి - అభివృద్ధి చేసి చూపిస్తా

- అవినీతి పాలనకు చరమగీతం పాడుదాం - రాజేంద్రనగర్ ముఖ చిత్రాన్ని మారుద్దాం - పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తా - వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతా - బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) : భారతీయ జనతా పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో మోడీ చొరవతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి రూ.5 వేల కోట్ల ప్రభుత్వ స్థలాలు అమ్మి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుపోతే కనీసం రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి 10 శాతం కూడా తీసుకురాని అసమర్థుడైన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఉన్నారని ఎద్దేవా చేశారు. 15 సంవత్సరాలుగా అసమర్థుడైన ఎమ్మెల్యేను మనం గెలిపించుకున్నామని ఆయన నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో చర్చించాల్సిన సమయంలో గురక పెట్టి నిద్రపోయే వాడు అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ వాటన్నింటిని పక్కన పెట్టి కేవలం మద్యం షాపుల గురించి అసెంబ్లీలో మాట్లాడే పనికి మాలిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలారా, విద్యావంతుల్లారా, మేధావులారా ఒక్క సారి ఆలోచించి తమ అమూల్యమైన ఓటును వేయాలని తెలిపారు. ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం ముఖ చిత్రాన్ని మారుస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రతి మండలంలో ప్రభుత్వ కాలేజీలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. దీంతో పాటు నిరుద్యోగ యువతకు పలు వృత్తి నైపుణ్యాలలో శిక్షణ ఇప్పించి వారికి మంచి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని అన్నారు. దీంతో పాటు ప్రతి పేదవాడికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద సొంతింటి కల నెరవేర్చే కార్యక్రమం చేపడుతామని హామీ ఇచ్చారు. ప్రధానంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం యువత పెడదారిన పడకుండా వారికి పలు క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించే కార్యక్రమాన్ని చేపడుతానని వెల్లడించారు.

# మహేశ్వరంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

## సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 23) మహేశ్వరం నియోజకవర్గంలో ఈ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మహేశ్వరం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని సర్పంచ్ గౌర ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నుండి 20 మంది కార్యకర్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ నుండి 20 మంది యువకులు అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఎంపీటీసీ రేఖ బాబురావు, సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని నరేంద్ర మోడీ గారి పాలనలో అందరినీ సమానంగా చూసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కడతారని అన్నారు. మహేశ్వరంలో అందేల శ్రీరాములు యాదవ్ ను మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న బిక్షపతి, అమరేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనంద్‌ను మరోసారి గెలిపించండి

## ప్రజా ఆశీర్వాద సభలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి



సభలో మాట్లాడుతున్న ఎంపి రంజిత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మాడల్ చేశారని, రాష్ట్రాన్ని సాధించి సుస్థిర పాలను తీసుకువచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో ప్రజా ఆశీర్వాద సభను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... కెసిఆర్ 14 సంవత్సరాలు ఉద్యమించి తెలంగాణ తీసుకొచ్చారని, నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంద న్నారు. కేసీఆర్ పాలనలో మన బ్రతుకులు మనం బతుకుదాం అనుకుంటే ఇతర పార్టీ నాయకులు యాక్టర్స్ వల్లే వస్తున్నారని, ప్రజలకు వారు అవసరం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నం చేస్తున్నారని, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచి హామీలను అమలు చేయలేకపోతుందన్నారు. కర్ణాటకలో 5 గంటల కరెంట్ మాత్రమే కాంగ్రెస్ ఇస్తుంది.మన తెలంగాణ లో 5 గంటల కరెంట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. తెలంగాణ కెసిఆర్ అడ్డని ఇతర పార్టీల ఆటలు ఇక్కడ సాగవన్నారు. తెలంగాణ అంటేనే సంక్షేమము. కెసిఆర్ కృషితో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని మెడికల్ కాలేజ్, ఆయుష్, ఆర్ఓ బ్రిడ్జి కోసం రూ.96 కోట్లు, మున్సిపల్ అభివృద్ధికి రూ.65 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఏ ప్రాంతానికి ఏది కావాలన్నది కేసీఆర్ కే తెలుసని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని, వికారాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ ను మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. పది రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసినట్లు అయితే మళ్ళీ గెలుపు మనదే అన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ అరాచక పాలన పోవాలంటే

# కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టండి

- తాండూరు ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది
- ఇక్కడి ఎమ్మెల్యే దోచుకొని దాచుకోవడానికే సరిపోయాడు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి వెల్లడి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 23): బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్పడుతున్న అరాచక పాలన పోవాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి అండగా ఉండాలని తాండూరు అసెంబ్లీ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాడు తాండూరు సెంగ్మెంట్ యాలల మండలంలోని సంగెం కుర్దు, కిస్టపుర్, దేవానుర్, తదితర గ్రామాలలో మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి తమ ప్రచారాన్ని జోరుహోరుగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తాండూరులో బిఅర్ఎస్ పార్టీకి చెందిన కొందరి నేతల అరాచకాలు పెచ్చు పెరిగి పోయాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ఎక్క డ చూసినా బెదిరింపులకు పాల్పడుతున్నారు అని ఆయన అన్నారు.ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి చేశాను అని ఎమ్మెల్యే చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, పాత నిధులతోనే అభివృద్ధి పనులు చేశారు అని అన్నారు. చేసిన పనులు కూడా నాసిరకంగా పని చేసి అవినీతికి పాల్పడ్డారు అని అన్నారు.తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోట్లాది రూపాయలతో ఇల్లు ఎట్లా నిర్మించుకున్నారు అని మనోహర్ రెడ్డి ప్రశ్నించారు. ఎలాంటి అవకాశం వారికి కల్పించిన తాండూరును పూర్తిగా అమ్ముకుంటారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలిపారు.పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు.ఆ పథకలతో ఎంతో మేలు చేకూరుతుం దని అని అన్నారు.తాండూరు ప్రాంతంకు తాను మంచి పాలన అందిస్తానని అందుకు గాను కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టండి అని ఆయన కోరారు. యలాల మండలం బిఅర్ఎస్ పార్టీ మండల మహిళా అ?యక్షురాలు రాణి మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మనోహర్ రెడ్డి గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఎక్కడ చూసినా ప్రజలు పెద్ద ఎత్తున జనం ముందుకు వచ్చి స్వాగతం పలికారు. మనోహర్ రెడ్డి జిందాబాద్‌కా బోయే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అంటూ కేరింతలు పెట్టీ హోరెత్తించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మురళీ కృష్ణ గౌడ్,డాక్టర్ సంపత్ కుమార్, భీమయ్య,రాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారానికి హాజరైన జనం.

# ప్రసాద్‌కుమార్ కుటుంబం తీరే వేరు

## మంచి చెడ్డలో మమేకం వారికే స్వంతం.

మర్పల్లి మేజర్‌న్యూస్(నవంబర్23)మాజీ మంత్రీ ప్రసాద్‌కుమార్‌రేకాదు వారి కుటుంబం తీరే వేరు ప్రజలలో మమేకమై మంచిచెడ్డలోమందుండంలో వారికే స్వంతమని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూన్నారుప్రసాద్‌కుమార్‌ఓడిన గెలిచిన ప్రజల మనిషి ప్రజలకొరకు ఆహోర్నిషలుకృషిచేస్తూ మంచిచెడ్డలో నియేజకవర్గంలోని ఏగ్రామాంలోనైనా సైరే పెండ్లి, ఉన్న చెడు కార్యక్రమం ఉన్నా స్వంత పనుల ను సైతం పక్కన పెట్టి ప్రజలలలో కలిసి వారికితొబుట్టువుగా ఉండి వెన్నింటి ఉండం డం ప్రసాద్ కుమార్‌కే దక్కిందని చెప్పవచ్చు ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారా మకాం పట్టణంకు మార్చామా అని ఎందో గెలిచాక ఎవ్రిని పట్టించుకోక తమ పనులలకే పరిమిత మైనా వారు ఎందరో కాని ప్రసాద్ కుమార్‌తో పాటు ఆయన తనయ సైతం మంచిచెడ్డలో తండ్రి బాటలోఉంటూ తండ్రికి తగ్గ తనయగా ఉండడం గమనార్హం గురువారం కొటమర్పల్లిలో జుంజూరు రాచయ్య, అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామార్శించారు ఇదే రోజు తుమ్మల పల్లిలో మన్నె వెంకటేశం వివాహం వేడుకలలో మాజరు కావడం గమనార్హం అటు తండ్రి, తండ్రీ ఎన్నికల ప్రచారంలో బీజీగా ఉండండతో కూతురు హజరవ్వడం గర్వంచతగ విషయమని పలువురు కొనియాడుతున్నారు.





# తాండూరులో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన జమతే ఇస్లాం హింద్

- తాండూరును అన్నీ రంగాలలో అభివృద్ధి పరుస్తా
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి వెల్లడి




తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 23): తాండూరు ప్రాంతాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి పరుస్తా అని, ముఖ్యంగా విద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తాను అని తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని జమతే ఇస్లాం హింద్ కార్యాలయంలో గురువారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి తాండూరులో పూర్తిగా మద్దతు ఇస్తూ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జమాతే ఇస్లాం హింద్ మద్దతు తెలుపడం చాలా మంచి పరిణామం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందగానే మొదటి ప్రాధాన్యత విద్య రంగానికి ఇస్తానని అన్నారు.తాండూరులో బిఇడి,పల్టెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేసి సాదిస్తా అని ఆయన చెప్పారు.బిఅర్ఎస్ పార్టీ వాళ్ళు చెపుతున్న మాదిరిగా కాకుండా తాండూరును అన్నీ రంగాలలో అభివృద్ధి చేస్తాను అని అన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందిస్తానని అందుకు గాను ప్రతి ఒక్కరూ తమకు అవకాశం ఇవ్వాలని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్,దరసింగ్, అబ్దుల్ రాహుపూ, సయ్యద్ బషీర్, అమిార్ అబ్దుల్లా,మసూద్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి

# నవీన్ కుమార్‌ను గెలిపించండి

★ మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 23): బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్‌ను గెలిపించాలని మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్‌ను గెలిపించాలని,ప్రజలను కోరుతూ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... పైసలు,మందుతో బిఆర్ఎస్ పార్టీ గెలవాలనుకుంటుందన్నారు. బిజెపి వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్‌కు టికెట్ రావడం సంతోషమన్నారు. బిఆర్ఎస్ అధికారం లేకపోతే 2 నెలలు కూడా ఆ పార్టీలో నాయకులు ఉండరని,కానీ బీజేపీలో మాత్రం అధికారం లేకపోయినా 30 సంవత్సరాలు నుంచి పార్టీని పట్టుకొని ఉన్నారన్నారు. తెలంగాణలో బిజెపి 40 ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకుంటుందని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో పింఛన్లు ఇస్తున్నారని,ఈ ప్రభుత్వం కాకా వచ్చే ప్రభుత్వం కూడా పింఛన్లు ఇస్తుందన్నారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ఫర్టిలైజర్లకు సబ్సిడీ అందిస్తుందని వివరించారు. వికారాబాద్ లో బీఆర్ఎస్ చేవెళ్ల నాయకుడు గుడ్లు అమ్ముకునే,గుడి భూములు మింగే వ్యక్తి డబ్బు సంచులతో వచ్చి ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతారని,ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఉజ్వల కింద గ్యాస్ సిలిండర్ వస్తుంది.గ్యాస్‌లో సిలిండర్ మోడీతో సంవత్సరానికి 4 గ్యాస్ సిలిండర్ ఫ్రీ గా ఇస్తారని తెలిపారు. మందకృష్ణ మాదిగ డిమాండ్ వర్గీకరణ వల్ల మాదిగలు బీజేపీకి మద్దతు లభిస్తుందన్నారు. బిజెపి అభ్యర్థి నవీన్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

-రంగన్నకు మద్దతు తెలిపిన రాయాపోల్ గ్రామ వడ్డెర కులస్థులు -కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు







తుర్కయంజాల్,మేజర్ న్యూస్( నవంబర్23): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇబ్రహింపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా యాచారం మండలం లోని గడ్డమల్లయ్యగూడ, మోగుళ్ళవంపు,యాచారం.ఆరుట్ల గున్‌గల్ గ్రామాలల్లో రోడ్ షో నిర్వహించారు . ప్రచారంలో హాజరైన మల్‌రెడ్డి రంగారెడ్డి కి ఘన స్వాగతం పలుకుతు డప్పుల దరువులలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నియంత పాలనకు చమరగీతం పాడాలని. బిజెపి, బీఆర్ఎస్ లకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రంగారెడ్డి పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మంచి రెడ్డి చేసిన అభివృద్ధి ఏం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ఇబ్రహీంపట్నం అభివృద్ధి సాధ్యమవుతుందని. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్‌లో చేరిన రాయపోల్ వడ్డెర కులస్తులు.రాయపూర్ గ్రామంలోని వడ్డెర కులస్తులు అందరూ మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోచేరారు.అదేవిధంగా మంచాల మండలం లోపలి గ్రామానికి చెందిన 50 మంది యువకులు మల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెర్రపల్లి గ్రామ యాదవ కులస్తులు రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.టిఆర్ఎస్ పార్టీని వీడిన అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం గ్రామం టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆకుల ధన్ రాజ్ గౌడ్ 70 మందితో అనుచరులతో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈసీ శేఖర్ మామమర్రి నిరంజన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. అమృత సాగర్. శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ. గజ్జి రామకృష్ణ యాదవ్. యాదయ్య మాజీ ఎంపిటిసి యాదయ్య. బాసాని బుచ్చిరెడ్డి. మచ్చ లక్ష్మణ్. సర్పంచ్ అచ్చన్న జంగయ్య. సురేందర్ రెడ్డి. ఉప సర్పంచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో జోరుగా బిజెపి ప్రచారం..-10 కిలోమీటర్లు మెగా ర్యాలి..



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 23): తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి మణికొండ మున్సిపల్‌లోని హుడాకాలనీ, పైప్‌లైన్‌రోడ్, సెక్రటేరియట్ కాలనీ, హనుమాన్ నగర్ మీదుగా మణికొండ మర్రిచెట్టు వరకు నాయకులు, స్థానికులు మొత్తం 2వేల మందితో 10 కి లోమీటర్లు భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ వాడల కరపత్రాలు పంచుతూ ప్రచారం అద్భుతంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ కాంగ్రెస్ పార్టీలో నాయకులకు గ్యారెంటీలేదని, ఇంక పథకాలను ఎలా నమ్మాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులను గెలిపిస్తే బిఆర్ఎస్ పార్టీలో చెరుతారని, కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మైనార్టీ రాజకీయాలతో భాగ్యనగరం భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని అన్నారు. కావున ఇతర పార్టీలను నమ్మకుండా బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి అధికారంలోకి రాగేనే ప్రతి ఒక్కరికి మంచిరోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షులు బీరప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు అంజన్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, హేమాంజలి, శ్వేత, వందన తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు

-కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ది -బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్ -సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) ః తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ తరపున గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చేసి ఆరు గ్యారంటిలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. బంగారు తెలంగాణ పేరుతో కేసీఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు,రైతులకు వ్యవసాయ భూమి, ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆధరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ అభ్యర్థిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగుల, పేద ప్రజల సమస్యలు తీరాలంటే ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి సోనియమ్మ రుణం తీర్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోకుండా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ ప్రధాన కార్యదర్శి చాన్‌పాషా, మాజీ సర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు రవీందర్, నాయకులు హైమద్, రఫిక్, మహేందర్, మహిపాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు తెలుపుదాం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 23); కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేసి తీరుతామని ప్రజలకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తెలియజేశారు. గురువారం నాడు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మహేశ్వరం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి నీ గెలిపించాలని కోరారు. జిల్లెలగూడ లోని అంబేద్కర్ నగర్, మైత్రి పురం కాలనీలలో గడప గడప ప్రచారం కొనసాగించారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, మీర్పేట్ మాజీ మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, వెంకటేష్, ఐత రాజు భాస్కర్, పైల శేఖర్ రెడ్డి, పరుశురాం, రామకృష్ణారెడ్డి, జై నరసింహారెడ్డి, సైదులు, షాన్వాస్, కానీలివాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో సమీక్షా సమావేశం



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎన్నికలపై కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు, ఓటర్ గైడ్‌ల పంపిణీ, అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ లిస్ట్ విషయాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వీ.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మళ్లి బీఆర్ఎస్‌కే పట్టం

-చేవెళ్లలో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం -మీర్జాగూడ సర్పంచ్ భీమయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) ః తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్‌పార్టీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని మీర్జాగూడ సర్పంచ్ భీమయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య తరపున గురువారం మీర్జాగూడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్థులను వేడుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణలో ఎవరు ఎన్నిక కుట్రలు పన్నిన రాష్ట్రంలో మళ్లి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మరిన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పేదలు చాలా సంతోషంగా ఉంటారన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే కాలె యాదయ్య మూడవసారి భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, బీసీబంధు, రైతుబీమా, రైతుబంధు, ఆసరా పింఛన్లు, ఇంటింటికి నల్ల నీళ్లు వంటి పథకాలతో పేద బడుగు, బలహీన వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలుపిస్తాయని, అందరికి అందుబాటులో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ది చేసుకుందామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తాండూరులో బిఅర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

★ మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః తాండూరులో బిఅర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని బీజేపీ పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీ ఇన కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాడు తాండూరు పట్టణంలోని బద్రేశ్వర్ టెంపుల్ కూడలిలో ప్రచారాన్ని నిర్వహించారు జన సేన బీజేపీ పార్టీ ల పొత్తు అభ్యర్థి ఇన శంకర్ గౌడ్, బీజేపీ పార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ తొ కలిసి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తులో భాగంగా ఇక్కడి నుండి జన సేన పార్టీ పోటీలో ఉన్నదని అందుకు గాను బీజేపీ పార్టీ తరపున పూర్తిగా మద్దతు ఇవ్వాలని అయన కోరారు తాండూరు ప్రాంతంలో బీజేపీ పార్టీ కి మంచి ఆదరణ కలిగి ఉంది అని అన్నారు బీజేపీ పార్టీ ని బద్లం చేసి అగ్ర నేత ఇన సంతోష్ జీ నీ అడ్డ దిడ్డగా తిట్టిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని ఓడించాలని కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు గతంలో బీజేపీ పార్టీ పై కుట్ర చేశారు అని అన్నారు బీజేపీ పార్టీ తరపున కోట్ల రూపాయలు ఇస్తామని హాస్య చూపారు అని ఎమ్మెల్యే చెప్పుకోవడం సిగ్గు చేటు అని, డబ్బులు ఇచ్చే అవసరం బీజేపీ కి లేదు అని అన్నారు తాండూరు కు ఎంతో మంచి పేరు ఉండేది అని ఎమ్మెల్యే మూలంగా ఎక్కడ చూసినా చెడు పేరు వస్తుంది అని అన్నారు తాండూరులొ డ్రగ్స్ కల్చర్ తెచ్చారు అని కొండ మండి పడ్డారు. అభివృద్ధి విషయ ములో ఎలాంటి మార్పు రాలేదు అని ఇక్కడ రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది అని ఆయన చెప్పారు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని అన్నారు సీఎం కెసిఆర్ కుటుంబం అందిన మేరకు రాష్ట్ర న్నీ దోచుకున్నారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ అభ్యర్థి శంకర్ గౌడ్, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, నేతలు బద్రు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం విస్తృత ప్రచారం

★ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభరాణి

పెద్దెముల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః ఉన్నత విద్యావంతులను సైతం ఉపాధి కూలీలుగా మార్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపు కొరకై ఎన్నికల ప్రచారాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు డివై. నర్సింలు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి విద్యాసాగర్, మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బుయ్యని మనోహర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాండూర్ నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు.



తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డికి ఆదరణ పెరిగిందని, ఊహించని రీతిలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తాండూర్ ఈ బ్లాక్ సెక్రెటరీ మీనాజ్, వార్డ్ మెంబర్ ఫయాజ్,ఆనంద చారి, రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భేరి రామచందర్ యాదవ్‌కి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



ప్రచారం చేస్తున్న బేరి రాంచందర్‌యాదవ్

పరిగి, మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః

పరిగి నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బేరి రామచందర్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా చిట్యాల గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను తన ఆపిల్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజలు స్పందించి తనకు ఓట్లు వేస్తే గ్రామ గ్రామాన అభివృద్ధి కోసం పాటుపడతానని అన్ని గ్రామాలకు తారు రోడ్లు వేయిస్తానని బస్సు సౌకర్యం కల్పిస్తానని అన్ని విధాల గ్రామాలను తీర్చిదిద్దుతాన ని అన్నారు. దీనికి చిట్యాల గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి నాయకులను చూస్తూనే ఉన్నాం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న చందంగా గ్రామాల అభివృద్ధికి నోచుకోక పరిగి నియోజకవర్గ ప్రజలు వలస వెళుతున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న మా భేరి రామచంద్రన్నకు అవకాశం ఇస్తే ఖచ్చితంగా పరిగి నియోజకవర్గాన్ని తప్పకుండా అభివృద్ధి చేస్తాడని అందుకే చిట్యాల గ్రామ ప్రజలంతా యాపిల్ గుర్తుకే వేస్తువేసి మా బేరి రామచంద్రన్నను గెలిపించుకొని పరిగి నియోజకవర్గాన్ని ఒక రామ రాజ్యం చేసుకుంటామని అన్నారు. మా చిట్యాల గ్రామమే కాకుండా పరిగి నియోజక వర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు భేరి రామచంద్రన్న గెలిపించాలని ఆపిల్ గుర్తుకే ఓటు వేయాలని అన్నారు.

# హస్తంగూటికి దర్గా ప్రదాన అనుచరులు

★ అదేబాటలో త్వరలో మరికొందరు



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్టార్ క్యాపెనర్ ఉన్న దర్గా దయాకర్ రెడ్డికి బిగ్ షాకిచ్చారు ఆయన అనుచరులు. ఆయన అనుచరులుగా పేరున్న చింతల నరసింహ రెడ్డి,కాటపాక కుమార్, పీర్జాదీగూడ నగర మాజీ అధ్యక్షుడు కొల్తూరి కుమార్,బొట్టుమంచి సునీల్, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు క్రిష్ణ చారిలతో పాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకులు గురువారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మల్లారెడ్డి దగ్గర గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు.అవమానాలు ఎదుర్కొలేకనే పార్టీని వీడుతున్నామని వారు తెలిపారు.పీర్జాదీగూడ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీకి నగర అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి అనుచరులు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారి బాటలోనే మరికొందరు ప్రదాన నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీలో ఏకపక్ష నిర్ణయాలు,ఒంటెద్దు పోకడలే కారణమని అంటున్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పోరేటర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా.. రేవంత్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 23): బీఆర్ఎస్ పార్టీ ఎన్నీ కుట్రలు చేసినా..ఈ సారి కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు, మోసపూరిత హామీలతో ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరబెట్టిందేమి లేదని, ఎన్నికలు రావడంతో మరోసారి ప్రజలను మోసగించేందుకు కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల మాయ మాటలను ప్రజలు నమ్మరాదని, చేయి గుర్తుపై ఓటేసి కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు హాజీబాబా, గోపాల్, కలీం, హాజీ, మౌలానా, బాబా, కరీం తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులలకు వరుసగా 5 రోజులు సెలవులు

- వినియోగదారులు 28న లావాదేవీలు నిర్వహించుకోవాలి
- జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రాంబాబు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః శాసనసభ ఎన్నికలు, వరసగా బ్యాంకులకు సెలవులు ఉన్నందున ఈనెల 28వ తేదీన మాత్రమే గ్రామీణ ఖాతాదారులు తమ లావాదేవీలను నిర్వహించుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా గ్రామీణ ప్రాంత బ్యాంకు సిబ్బంది అందరూ ఎన్నికల విధులలో పాల్గొంటున్నందున ఈనెల 29, 30 తేదీలతో పాటు 25, 26, 27 తేదీలలో వరసగా ప్రభుత్వ సెలవులు ఉన్నందున ఖాతాదారులు ఇట్టి విషయాన్ని గమనించి, తమ లావాదేవీలను ఈనెల 28న నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ సెలవు దినాలు తప్ప మిగతా అన్ని రోజులలో బ్యాంకులో యధా విధిగా పనిచేస్తాయని ఆయన తెలియజేశారు. ఖాతాదారులు ఎట్టి విషయాన్ని గమనించి అసౌకర్యానికి గురి కాకూడదని తెలిపారు.

# నాకు ఒక్క అవకాశం ఇవ్వండి

- తాండూరును అభివృద్ధి దిశగా నడిపిస్తా
- జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ గౌడ్ వెల్లడి



పెద్దెముల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః తాండూరు ప్రాంత అభవృద్ధి జరగాలంటే తనకు వొక్క అవకాశం ఇవ్వండి అని జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ గౌడ్ కోరారు.పెద్యేముల్ మండల పరిధిలోని గొట్ల పల్లి, ఇందూర్, ఆత్కూర్, ఆత్కూర్ తాండా,తట్టే పల్లి, పాషా పూర్,అడ్కిచెర్ల, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ స దర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ....... జనసేన అభర్థి నైన నాకు ఒక్క సారి అవకాశం ఇవ్వండి అని,30 తారీకు రోజు జరిగే ఎన్నికలలో (గ్లాసు )గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి. జిల్లా ప్రధాన కార్యదర్శి యూ రమేష్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు సందీప్ కుమార్, బిజెపి నాయకులు బంటారం బద్రేశ్వర్, సీనియర్ నాయకులు మనోహర్ రావు,హరీష్ గౌడ్, ప్రదీప్, వీరు శివాజీ, మల్లేష్ యాదవ్, రాము సాగార్, రాము, ప్రవీణ్, బాలు, నరేష్, అశోక్, హరి, బిచ్చి రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి అంటే ఇదేనా మల్లారెడ్డి...

- పార్కు స్థలాలు అమ్ముకోవడం
- నాలాలు, కుంటలు కబ్జా చేయటం.
- చిన్న వర్షానికే కాలనీలు జలమయం
- డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు పంచకపోవటం
- ఎస్.ఎన్.డి.పి పనులు పూర్తి చేయకపోవటం
- ఒక్క కళాశాల తీసుకురాలేకపోవడం.
- సొంత యూనివర్సిటీలు తెచ్చుకోవడం.
- కార్పొరేట్ రాజకీయాలు మానుకో...
- ప్రజాసేవ చేయడం నేర్చుకో...
- పీర్జాదీగూడ ప్రచారంలో వజ్రేశ్ యాదవ్.







మేడిపల్లి మేజర్ న్యూస్: పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్వహించిన ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ...పీర్జాదీగూడ కార్పొరేషన్‌లో అభివృద్ధి పేరునా అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. పార్కు స్థలాలు బహిరంగంగా వేలం పెట్టి అమ్ముతున్నారని, నాళాలు, కుంటలు కబ్జాకు గురికావడంతో వర్షం వస్తే కాలనీలన్ని జలమయం అవుతున్నాయని అన్నారు. వర్షాకాలంలో ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవనం సాధించాల్సి దుస్థితి ఈ బిఆర్ఎస్ పాలకుల పాపమేనని వాపోయారు.¯ొండున్నర సంవత్సరాల క్రితం ఇక్కడి ముంపు ప్రాంతాలను శాశ్వత పరిష్కారం కొసం రుపోందించిన ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు ప్రారంభించిన 5 శాతం కూడా పనులు కాలేదని దీనికి స్థానిక మేయర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో ఎన్నికైన మల్లారెడ్డి ప్రజా సంక్షేమాన్ని మరిచి స్వంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని మల్లారెడ్డిపై మండిపడ్డారు. ఈ ప్రాంతంలో వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కావడానికి కారణం మల్లారెడ్డి మాత్రమేనని అన్నారు. సర్కారు జూనియర్,డిగ్రీ కళాశాలలు తీసుకు రావడంలో విఫలమైన మల్లారెడ్డి తాను మాత్రం స్వంత యూనివర్సిటీ తెచ్చుకున్నారని విమర్శిం చారు. ప్రజా బలం ముందు మల్లారెడ్డి ధనబలం పనిచెయ్యదనీ, ప్రజా సమస్యలను గాలికోదిలి, కేవలం ధనబలంతో గెలిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నార ని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మల్లారెడ్డి ఏ రోజు ప్రజా సేవ గురించి పట్టించుకోలేదని, మళ్ళీ ఎన్నికలు రాగానే కార్పోరేట్ రాజకీయాలు చేసేందుకు డబ్బు సంచులతో ఓట్లను కొనుగోలు చేయడానికి వస్తున్నాడని మల్లారెడ్డి రెడ్డి మాయ మాటలు ప్రజలు నమ్మె పరిస్థితులలో లేరని లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,పీర్జాదీగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్,మహిళ అధ్యక్షురాలు శ్రీలత నాయక్,మీసాల నాయక్,దర్గా సుధకార్ రెడ్డి,ఉదయ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## బీజేఎంసీలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ రోడ్‌షో

– ఓటు వేసి ఆశీర్వదించాలని కోరిన అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆ పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా బీజేపీ పార్టీ నాయకులను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. అడుగడుగునా బీజేపీ పార్టీ నేతలకు జన నీరాజనం పలుకుతున్నారని వివరించారు. గురువారం హైదర్ షాకోట్, బైరాగిగూడ, గంధంగూడలో భారీ రోడ్‌షోను నిర్వహించారు. అంతేకాకుండా శివసాయినగర్, శాఖరగుట్ట, గాంధీనగర్ కాలనీల మీదుగా యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా స్థానికంగా బై బై ప్రకాష్‌గౌడ్ నినాదాలతో హోరెత్తింది. ఇంటింటికి పోస్టర్లు అంటిస్తూ తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గెలుపొందగానే ప్రకాష్‌గౌడ్ అవినీతి, కబ్జా వ్యవహారాలను డాక్యుమెంట్లతో సహ నిరూపిస్తామన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనుచరులకే ఇప్పించుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఓటమి భయంతో ఇతర పార్టీల నాయకులను ప్రలోభ పెడుతున్నారన్నారు. మైనార్టీ ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు

- జడ్పీటీసి బొక్క జంగారెడ్డి
- ప్రజా ఆశీర్వాద సభ వేదికపై సీఎంకు స్వాగతం



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 23) మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. గురువారం బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు కందుకూరు మండలం నుండి సుమారు 14 వేలమంది ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని డిసెంబర్ 3న సబితా ఇంద్రారెడ్డి భారీ మెజారిటీతో సాధించి గులాబీ జెండా ఎగరవేయబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశీర్వాద సభ వేదికపై సీఎం కేసీఆర్ కు జంగారెడ్డి స్వాగతం పలికారు.

## రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 6 గ్యారంటీల పథకాలపై తొలి సంతకం

★ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 23): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆరుగ్యారెంటీల పథకాలపై తొలి సంతకం చేస్తాడని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ధారూర్ మండలం నాగసాన్పల్లి, తరిగోపుల,మైలారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాద్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేస్తాడని అన్నారు. మోసపూరితమైన మాటలు చెప్తూ పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కెసిఆర్ ను గద్దె దించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకి ఓటు వేసి అధిక మెజారిటీతో తనను గెలిపించాలని అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ల మద్దతు అందెలకే

చలాన్లతో మా పొట్ట కొడుతున్నారు: ఆటో డ్రైవర్లు



ఆటో నడుపుతున్న అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 23): ఆటో యూనియన్ల మద్దతు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కే అందిస్తామని అన్నారు. గురువారం ఆటో యూనియన్ల అందరు సమావేశంలో నిర్వహించి మద్దతు ప్రకటించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆటోవాలాలకు ఉచితంగా ప్రమాద బీమా మీర్పేట్ కార్పొరేషన్ ఓఖి నుంచి భారీగా తరలివచ్చి శ్రీరాములు యాదవ్ కు మద్దతు మహేశ్వరం నియోజకవర్గం నుంచి సబ్బండ వర్గాల మద్దతు అందెల శ్రీరాములుకు లభిస్తుంది. ఈ ఆదరణ ఎన్ని జన్మల పుణ్యమో అంటూ.. మీ రుణం తీర్చుకుంటా అని హామీ ఇచ్చారు శ్రీరాములు యాదవ్. మీర్పేట్ కార్పొరేషన్ నుంచి బీజేపీ నాయకులు చవ్వ శ్రవణ్, బీజేవైఎం అధ్యక్షులు ముఖేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా ఆటోలు తరలివచ్చారు. ఈ సందర్భంగా అనేక సమస్యలను శ్రీరాములన్న దృష్టికి తెచ్చారు. ప్రమాదబీమా ఆటో స్టాండ్లు, ట్రాఫిక్ చలాన్ల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని... వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని భరోసా ఇచ్చారు అందెల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో ఆటోవాలాలు శ్రీకాంత్, శ్రీనివాస్ సహా స్థానిక బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూమ్ ఆవరణలోకి ఎవరు రాకుండా గట్టి నిఘా ఉంచాలి

★ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారితో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

పరిగి,మేజర్ న్యూస్ (నవంబర్23): ఈవీఎం, వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూమ్ ఆవరణలోకి ఎవరు రాకుండా గట్టి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలోని ఈవీఎం, వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూమును ఆయన పరిశీలించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఈవీఎం, వివి ప్యాట్స్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసీఐఎల్ ఇంజనీర్లకు ఆయన సూచించారు. గుర్తింపు కార్డులు లేకుండా ఎవరిని స్ట్రాంగ్ రూమ్‌లోకి అనుమతించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్, ఈవీఎం నోడల్ అధికారి పురుషోత్తంలు ఉన్నారు.

# కొడంగల్ బీజేపీ అభ్యర్థికి ఆదరణ కరువు!

- ప్రచారానికి నాయకులు, కార్యకర్తలు దూరం..?
- అభ్యర్థి ప్రకటన నుంచి వ్యతిరేక స్వరాలు
- పార్టీని వీడిన పలువురు సీనియర్ నాయకులు
- ఎన్నికల ప్రచారానికి దూరం..ఇంటికే పరిమితమైన అభ్యర్థి
- పార్టీ ఎన్నికల ప్రచార ఫండ్‌ను మిగుల్చుకునే యోచనలో ఉన్నట్లు ఆరోపణలు..?


బీజేపీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు కూర వెంకటయ్య

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (నవంబరు 23): కొడంగల్ బీజేపీ నాయకుల్లో ఐక్యత కొరవడింది. అభ్యర్థిని ప్రకటించినప్పటి నుంచి అంతర్గత విభేధాలు భగ్గు మంటున్నాయి. దీంతో ఒక్కొక్కరు పార్టీని వీడారు. నామినేషన్‌ల దాఖలుకు ఒక్క రోజు ముందు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ అధిష్టానం అంతా సర్దుకుంటుందిలే అనుకున్నా..ఆ పార్టీలో లుకలుకలు అంతకంతకు పెరుగుతూనే పోయాయి. కొడంగల్ బీజేపీ అభ్యర్థి బంటు రమేశ్‌తో కలిసి నడిచే ప్రసక్తే లేదంటూ ఎవరికి వారుగా పక్కకు వెళ్లారు. కొంత మంది పార్టీలో ఉన్నామని చెబుతున్నా..పని చేసేందుకు ముందుకు రాకపోగా, మరి కొందరు పక్క పార్టీల్లోకి జారుకుంటున్నారు. ఇక ఒకరిద్దరు అయితే బంటు రమేశ్‌తో కలిసి పని చేయలేమంటూ కామ్‌గా ఉండిపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని అనేంతగా ప్రచారం కొనసాగింది. కానీ కాలం గడిచేకొద్ది రాష్ట్రంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో బీజేపీ మెల్లమెల్లగా తన ప్రభావాన్ని కోల్పోతూ వచ్చింది. ఇక కొడంగల్ నియోజకవర్గంలోను అంతర్గత కలహాలు నేపథ్యంలో ఆ పార్టీలో ఏం జరుగుతుందనేది అధిష్టానానికి కూడా అంతుపట్టని పరిస్థితి నెలకొంది. ఇక ఎన్నికల ప్రకటన తర్వాత ఓ ఇద్దరు, ముగ్గురు నేతల మధ్య టికెట్ పంచాయతీ తారాస్థాయికి చేరింది. టికెట్ నాకంటే నాకంటూ ఎవరికి వారు సోషల్ మీడియాలో తమ వర్గాలతో పోస్టులు పెట్టిస్తూ పార్టీ శ్రేణులను అయోమయానికి గురి చేశాయి. కొడంగల్ బీజేపీ టికెట్ బంటు రమేశ్‌కు వరించింది. ఇక అప్పటి నుంచి బీజేపీలో రోజుకో పరిణామం చోటు ఉండగా చేసుకుంటూనే ఉంది. ఇదీలా ఎన్నికల ప్రచారానికి పార్టీ అందించే ఫండ్‌ను మిగుల్చుకునే యోచనలో ఉన్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి.


రాజీనామా పత్రం

★ కొందరు సైలెంట్.. మరి కొందరు జంపింగ్

బంటు రమేశ్‌కు టికెట్ కేటాయించడం పట్ల బీజేపీలో చాలా మంది నాయకులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. చివరి నిమిషం వరకు టికెట్ ఆశించి భంగ పడ్డ కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం దేవరఫస్లాబాద్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి కూర వెంకటయ్య బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఏకంగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీజేపీకి రాజీనామా చేసిన ఆయన ఇండిపెండెంట్ అభ్యర్థిగా తన నామినేషన్‌ను దాఖలు చేసి కొడంగల్‌లో బరిలో ఉన్నారు. ఈయనతో పాటు మరో సీనియర్ నాయకుడు ఇటీవలే బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. టికెట్ ఎవరికి వచ్చినా కలిసి పని చేస్తామని అంగీకరించిన నాయకులు బంటు రమేశ్‌కు టికెట్ దక్కగానే తాము కలిసి నడవలేమని చేతులెత్తేశారు. అటు బీజేపీ అనుబంధ సంఘాలు కూడా బీజేపీ అభ్యర్థికి మద్దతు తెలిపేందుకు వెనకాముందు ఆడుతున్నట్లు తెలుస్తుంది. పార్టీ అభ్యర్థి ఎవరిని లెక్క చేయకుండా ఒంటెద్దు పోకడ పోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రజల మధ్యలోకి వెళ్లడానికి అభ్యర్థికి ఏ మాత్రం సహకరించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో ఆయన ప్రజల ఆదరణకు దూరమవుతున్నారనే ఆరోపణలు సైతం ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలోని చాలా చోట్ల ఆయన వ్యవహార శైలి నచ్చక పలువురు పార్టీని వీడి ఇతర పార్టీల్లో చేరారు.

★ బీజేపీ శ్రేణులను ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు


బంటు రమేశ్, కొడంగల్ బీజేపీ అభ్యర్థి

కొడంగల్ బీజేపీ అభ్యర్థి బంటు రమేశ్ పాత బీజేపీ శ్రేణులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఆయన చుట్టు ఉన్న వారి మాట తప్ప ఎవరి మాట వినే పరిస్థితి లేదంటున్నారు. అందరిని కలుపుకొని ముందుకు సాగనప్పుడు పార్టీలో ఉన్నా ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

## తండాలను పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత బీఅర్ఎస్ పార్టీదే

### ప్రతి గ్రామానికి ప్రతి తండాకు 2 సంవత్సరాల్లో రూ.50 లక్షలు మంజూరు చేసింది ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



పెద్దేముల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః
తండాలను పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత బీఅర్ఎస్ దేనని జెడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. ఈరోజు పెద్దేముల్ మండలం కందేనెల్లి, జైరాం తండా, ఎర్రగడ్డ తండాలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఅర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ఆమె తండా వాసులకు వివారించారు. మూడవసారి కేసిఆర్ ముఖ్యమంత్రి, మళ్ళీ తాండూరులో రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే గా అవగానే అమలు చేసే మానిఫెస్టో తెలియజేశారు. ప్రతి తండాకు 2 సంవత్సరాల్లో రూ. 50 లక్షలు మంజూరు చేసింది ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కనీస సదుపయాలు లేక తండా వాసులు ఇబ్బంది చూసి బీ అర్ ఎస్ పార్టీ వచ్చాక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు,వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## ఎదులాబాద్‌లో వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 23): మండలంలోని ఎదులాబాద్ గ్రామంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ ఘనంగా జరిగింది. రామాలయం సమీపంలో పూస(మంత్రి)నర్సింహ్మస్వామి 18వ పడి పూజ కార్యక్రమాన్ని గురుస్వామి బర్ల అంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి 18మెట్ల పూలమాలలతో అలంక రించి అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. స్వాములు శరణుఘోషల మధ్య భజనలు, కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు. అనంతరం మాలదారుల కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీనివాస్, రాచకట్ల కృష్ణ, మాచర్ల పాండు, డబ్బా నర్సింగ్‌రావు, నర్సింహ్మ, గాజుల సంతోష్, రాఘవేందర్, మాలదారులు పూస నరేందర్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటిలపై ఇంటింటి ప్రచారం


మెట్లకుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 23): మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు పార్టీ ప్రకటించిన 6 గ్యారంటిలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దళిత వాడ, బీసీ కాలనీల్లో పర్యటించి ఇంటింటికి గ్యారంటి కార్డులను పంపిణీ చేశారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లతో అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దశరథ్‌యాదవ్, నర్సిములునాయుడు, శశాంక్‌రెడ్డి, శ్యామయ్య యాదవ్, వెంకటయ్య, క్రిష్ణ, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మల్లేశ్, గున్న రాంగోపాల్‌రెడ్డి, నాయకులు మల్లేశంనాయుడు, హాజీబాబా, రాములు, చిన్నసత్తయ్య, దోమ వెంకటయ్య, వెంకటయ్య, క్రిష్ణయ్య, అశోక్, శివ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి

### ★ ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు


గ్యారంటిల గురించి వివరిస్తున్న సర్పంచ్ శంకర్‌నాయక్, నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 23): కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి జరుగుతుందని పోచమ్మతండా సర్పంచ్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మోత్కుల బండతండా, టేకుల్‌కోడ్ తండా తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన 6 గ్యారంటిల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్‌రెడ్డి సీఎం అయితే ఈ ప్రాంతం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో చేయి గుర్తుపై ఓటేసి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, మోతిలాల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 23): టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు తదితరులు అన్నారు. గురువారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటిల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరాదని, ఈ సారి ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటేసి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీం, వర్కింగ్ ప్రసిడెంట్ దాము, పట్టణ ప్రధాన కార్యదర్శి రమేశ్, కార్యదర్శి జీ.రాము, కౌన్సిలర్ శంకర్‌నాయక్, బి.శివ, అరుణ్, యాదిరెడ్డి, దస్తప్ప, అశ్వాక్, హమీద్, సిరాజుద్దీన్, కలీం తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌దే

## - 2 హయాంలు మోస పోయింది చాలు - కాంగ్రెస్‌ని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః బిఆర్ఎస్ పాలనలో 2 హ యాంలు మోస పోయింది చాలు అని ఇక కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపించి పేదల మెచ్చే రాజ్యం తెచ్చుకుందాం అని రాజెంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రాచారంలో భాగంగా ఇంకా వారం రోజులు గడువు ఉండడంతో ప్రచారం స్పీడు పెంచారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కస్తూరి నరేందర్ నాయకులతో కలిసి గౌలిదొడ్డి, వట్టి నాగుల పల్లి, వివేకానంద కాలనీ, ఖానాపూర్, గండిపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు, నాయకులు భారీగా రోడ్‌లో ర్యాలి నిర్వహించి, గజమాలతో స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలలో కెసిఆర్ తెలంగాణ ప్రజలకు చేసిందేమి లేదని, ప్రజలకు మాయా మాటలు చెప్పి కాలం గడిపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ





అధికారంలోకి రాగానే యువత కోసం జాబ్ క్యాలెండర్, ఫ్రీ బస్ ఫర్ ఉమోన్ (ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం), తక్కువ ధరకు సిలెండర్ వంటి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఒక్కసారి కాంగ్రెస్‌కి అవకాశం ఇస్తే పేదల పాలిట ఉంచి పాలన కోనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ సభ్యులందరూ... అందెలకే మద్దతు

★చలానతో మా పొట్ట కొడుతున్నారు.. ఆటో డ్రైవరు



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 23); మీర్పేట్ కార్పొరేషన్, బి ఎం ఎస్ కార్పొరేషన్ నుండి భారీగా తరలివచ్చి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు సబ్బండ వర్గాలు మద్దతు ఇచ్చారు. ఈ ఆదరణ ఎన్ని జన్మల పుణ్యమో అంటూ మీ రుణం తీర్చు కుంటమని హామీ ఇచ్చారు. అందులో శ్రీరాములు యాదవ్ మీర్పేట్ కార్పొరేషన్ నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు చెవ్వా సర్వం బీ జే వై ఎం అధ్యక్షులు ముఖేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా ఆటోలు తరలి వచ్చాయి, ఈ సందర్భంగా అనేక సమస్యలు అందేల దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రమాద బీమా, ఆటో స్టాండ్లు, ట్రాఫిక్ చాలన్లు, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వారి కుటుంబాలలో వెలుగులు నింపు తా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో వాలాలు శ్రీకాంత్, శ్రీనివాస, స్థానిక భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి

కాంగ్రెస్ నాయకులు డప్పు నవీన్‌కుమార్, అంకం శ్రీనివాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) : అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డప్పు నవీన్‌కుమార్, అంకం శ్రీనివాసులు అన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు వార్డులలో వారు పర్యటించి రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్, బీజేపీలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో పాలన చేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. ఈ కార్యక్రమంలో పీరంచెరువు మాజీ వార్డు సభ్యులు మహ్మద్ అమీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కడదాం... మళ్ళీ సబితమ్మను గెలిపిద్దాం



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 23); అభివృద్ధి చేసిన విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి నీ మళ్లీ గెలిపిద్దా మని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ లో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మిర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకృష్ణా రెడ్డి, ఆధ్వర్యంలో కెసిఆర్ మహాసభకు భారీ అభిమాన బలగం తో జిల్లెల్ల గూడా నుండి బయలుదేరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీరు పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మీర్పేట్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు. అర్కల భూపాల్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, ఎస్ లావణ్య బీరప్ప, బి. రాజేందర్ రెడ్డి, బి. బాల మణి గౌరీ శంకర్, ఆండాలు అంజయ్య, సురేఖ, లక్ష్మణ్, ఎం సురేఖ రమేష్ పి ప్రభాకర్ రెడ్డి, గోపి యాదవ్ ,రమేష్ రెడ్డి, వి నరసింహారెడ్డి అర్జున్, జంగయ్య ,సుదర్శన్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి, రవీందర్ రెడ్డి, ఎస్ బాలరాజు, జ్ఞానేశ్వర్ ఆచారి, దయానంద్, ఎల్ లక్ష్మణ్, రామకృష్ణ, లత, శేఖర్ పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్‌గా సున్నపు వసంతం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 23) ః టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ నేతృత్వంలో 6మంది టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్‌గా నియ మించారు. చేవెళ్లకు చెందిన కాంగ్రెస్‌పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతంను టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్‌గా నియ మించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ఆరు గ్యారంటి పథకాలతో తెలం గాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్‌గా నియమించిందని,పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంతో పనిచేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీ.అర్.ఎస్ నాయకులు రాయబండి



తుర్కయంజల్,మేజర్ న్యూస్(నవంబర్ 23):ఇబ్రహీంపట్నం శాసనసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి స్పష్టం చేశారు. గురువారం తుర్కయంజాల్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రయబండి వెంకటేష్ టిపిసిసి సభ్యులు ,కౌన్సిలర్ కాకుమాను సునీల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి చైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అందించే 6 గ్యారంటీలను వివరిస్తూ 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ ఓటు వేసి గెలిపించాలని ఆమె విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటిచెట్టి అశోక్ గౌడ్, 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకుమాను రాజు , రావుల వీరేశం , మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశనాయక్ , రాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేయాలి:హరిత దన్‌రాజ్‌గౌడ్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్(నవంబర్ 23):ఎన్నికల ప్రచారంలో భాగంగా తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిదిలోని ఇంజాపూర్ గ్రామంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లిహరిత దన్ రాజ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా అమో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారెంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ వైపల్యాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి రంగన్న గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ ప్రచార కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ , కర్ణాటక రాష్ట్రనీ చిత్రదుర్గ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం. కె తాజ్ పీర్ , కర్ణాటక రాష్ట్ర ఓ బి సి జనరల్ సెక్రటరీ ఆంజనేయులు , తుర్కయంజాల్ మైనారిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ పాషా ,అల్లాబక్షి డీసీసీ వైస్ ప్రెసిడెంట్,అబ్దుల్లా డిసిసి మైనారిటీ ప్రెసిడెంట్, అబ్దుల్ రెహమాన్ మైనారిటీ రాష్ట్ర సెక్రటరీ, ఎన్. డి .కుమార్ ఓ బి సిడి .సి.సి అధ్యక్షులు కర్ణాటక,సి.పి. ఐ నాయకులు కాటం రాజ్ గౌడ్ తదితులున్నారు.

## భర్త (కె.ఎల్.ఆర్ ) గెలుపుకు భార్య ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 23); మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే ఎల్ ఆర్ కి మద్దతుగా కే ఎల్. ఆర్ సతీమణి విజయలక్ష్మి తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కే ఎల్ ఆర్ సతీమణి విజయలక్ష్మి తో పాటు ఎన్నికల ప్రచారంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కందడి శ్రీరామ్ రెడ్డి, బడంగ్ పేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సూభాన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేతురు ల ఆనంద రెడ్డి, పుట్ట గళ్ల జగన్, బంగారి అశోక్, బంగారు మురళీమోహన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పష్టమైన విజన్‌తో తాండూరు ప్రాంతాన్ని

# అన్నీ రంగాలలో అభివృద్ధి పరుస్తా...

- మోసగాళ్ళ మాటలు నమ్మకండి
- అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతా..



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః స్పష్టమైన విజన్ తొ ముందుకు సాగుతూ అన్నీ రంగాలలో అభివృద్ధి ని సాది స్తా అని తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు తాండూరులో కురుమ సోదరులు గురువారం నాడు తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనం కు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో రాబోయే ప్రమాదాలను అరికట్టే శక్తి ప్రజల చేతిలోనే ఉంది అని ఆయన అన్నారు ఎవరికి వేసిన ఓటుతో లాభం జరిగిందో ప్రజలు ఆలోచించాలి అని ఆయన అన్నారు తాండూరు ప్రాంతం లో డ్రగ్స్ కల్చర్ తెచ్చి అల్లకొల్లలం చేస్తున్నారని ఆ మమ్మరిని అరికట్టాలని అన్నారు తాండూరు ప్రాంతం ను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు తాండూరు లొ నిర్వహించిన కురుమ ఆత్మీయ సమ్మేళనం ఫూల్ సక్సెస్ ఐనది చాలా మంది బి అర్ ఎస్ పార్టీ కి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ లొ చేరారు సమ్మేళనం కు వచ్చిన వారు కేరింతలతో హోరెత్తించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ధరసింగ్, మురళీ కృష్ణ గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, నగప్ప తొ పాటు వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు

# దేశంలోనే సంక్షేమ పథకాలుకు పెద్దపీట వేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కింది

★ తాండూరు ఎమ్మెల్యే పైలెట్‌రోహిత్ రెడ్డి



బషీరాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః దేశంలోనే సంక్షేమ పథకాలుకు పెద్దపీట వేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్‌రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం బషీరాబాద్ మండలం కంసాన్పల్లి, గోటిగ్గకలాన్, గోటిగా కుర్దు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు ఇతర పథకాలను అందిస్తున్నామన్నారు. ఆసరా పథకం కింద ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు ఇస్తున్నామన్నారు. తెలంగాణలో 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తున్నామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకి 3000 పెన్షన్ ఇవ్వబోతున్నామన్నారు. రూ.1200 గ్యాస్ సిలిండర్‌ని 400 చేస్తున్నాందొడ్డు బియ్యం బదులు సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా అందించబోతున్నామన్నారు.

# రేషన్ డీలర్ నరహరి మృతి



పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః పరిగి మండల పరిధిలోని కాళ్లాపూర్ గ్రామ పంచాయతీ రేషన్ డీలర్ సోమగారి నరహరి(45) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. కాళ్లాపూర్ పరిధిలో ఉన్న లొంక్ష క్షేత్రంలో ప్రతి మంగళవారం అన్నదానం కార్యక్రమాని చూసుకునేవారు. అందరిలో కలవిడి వ్యక్తిగా మంచి పేరును సంపాదించుకున్నారు. కాల్లాపుర్ గ్రామంతో పాటుసయ్యద్ మల్కాపూర్, రాఘవాపూర్, గ్రామాలలో కూడా గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ డీలర్ ఇంఛార్జిగా కొనసాగుతున్నారు. ఉన్నటుండి అకస్మాత్తుగా వ్యక్తి అకాల మరణం చెందడం పట్ల గ్రామస్థులు, నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ పాలనలోనే కుల్కచర్ల అభివృద్ధి

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి
- కుల్కచర్ల మండలంలో జోరుగా ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ప్రతిమారెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః టిఆర్ఎస్ పాలనలోనే కుకచర్ల మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పరిగి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నా భర్తను దీవించండి పరిగినిమరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, మళ్ళీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని, తన భర్త మహేష్ రెడ్డి మళ్ళీ గెలిస్తే పరిగి నియోజకవర్గానికి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భృంగి హరి కృష్ణ,మహిళా నాయకులు విజయమాల, మాధవి మన్మోహన్ రెడ్డి, నాయకులు భృంగి శ్రీశైలం, చాపల గూడెం సర్పంచ్ గండి లక్ష్మణ్, నాగని బిచ్చన్న, సత్తయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

★ కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వైద్య బృందం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ జకీర్ అలీని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు ప్రమోద్ రావు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః దౌల్తాబాద్ మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు సయ్యద్ జకీర్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రమోద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాసిమ్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబరు 23): మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకుడు టి.సాయిలు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కృషితోనే గ్రామాలు, తండాల్లో అన్నీ విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదించి కొడంగల్‌లో పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాండూరు అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

★ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



బషిరాబాద్,మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు ఎక్కువగా వస్తున్నాయని గౌరవ ఎమ్మెల్యే గారు అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ తాండూరు యూత్ అధ్యక్షుడు అనిల్ బాండ్, వెంకట్ ఆధ్వర్యంలో యాలాల మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళలు, యువకులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. గౌరవ ఎమ్మెల్యే గారు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారు మాట్లాడుతూ...కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.పార్టీలకతీతంగా అర్హులకు పథకాలు అందజేస్తున్నా ఏకకై పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకై పరిగికి తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎమ్మార్పీఎస్ సభకు తరలి వెళ్తున్న కుల్కచర్ల మండలం నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః ఎస్సీ వర్గీకరణ సాధించుకునేందుకు దళిత సంఘాలను అన్నింటిని ఏకతాటిపైకి తెచ్చి వర్గీకరణ దిశగా కృషి చేద్దామని మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె.భరత్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అమలుకై పరిగి పట్టణంలో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ సభకు మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె.భరత్ కుమార్, మండల అధ్యక్షుడు ఎర్రం రాములు,ప్రధాన కార్యదర్శి శ్రీ కొమ్ము శ్రీనివాస్,ఇంచార్జీ వెంకటయ్య ఆధ్వర్యంలో కుల్కచర్ల మండలం తరపు నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున సభకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు టి.వెంకటేష్, ఎన్‌ఎల్లయ్య, బాలయ్య, పి.వెంకటయ్య, డి.వెంకటయ్య, చంద్రయ్య, వెంకటయ్య, నర్సింహులు, హన్మంతు, రాములు, భాను, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ జన సంద్రమైన యాచారం

**-ఇబ్రహీంపట్నంలో బిజెపి జెండా ఎగిరేస్తాం -రాసిపెట్టుకోండి - మంచిరెడ్డి కాదు ఆయన సంచిరెడ్డి - చీకోటిప్రవీణ్**





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ 23 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రియాచారంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా చీకోటి ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చీకోటి ప్రవీణ్ మాట్లాడుతూబీఆరెస్, కాంగ్రెస్ పార్టీలపై విరుచుకుపడ్డారు. బీఆరెస్, కాంగ్రెస్ ఎం.ఐ.ఎం పార్టీ కనుసన్నల్లోనే ఉన్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాకఈ చీకటి రాజకీయాల్ని అంతం చేస్తామన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి కబ్జాల లిస్టు చిత్రగుప్తుడుకూడా రాయలేడని, ఎంత దోచుకున్నాడోలెక్కే లేదన్నారు. ప్రజలు ఏదైనా సమస్యనుపరిష్కరించమని స్థానిక ఎమ్మెల్యే దగ్గరకి వెళ్తేనయన భయాన బెదిరించి వాళ్ళ భూముల్నిలాక్కుంటున్నారని అన్నారు. అతను మంచిరెడ్డికాదని సంచిరెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీమన దేశాన్ని ధర్మాన్ని నాశనం చేయడానికేపనిచేస్తోందని అన్నారు. మల్ రెడ్డి ఒక్కోసారిఒక్కో గుర్తు ఒక్కో పార్టీతో వస్తున్నాడని, అతనికిఅధికార దాహం తీరలేదని అన్నారు. ఈసారి ఈదొంగల్ని ప్రజలే తరిమికొడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులుకొప్పు బాషా మాట్లాడుతూ గ్రామ స్థాయిలోబిజెపి పార్టీ బలంగా రూపుదిద్దుకుందని,ఎమ్మార్పీస్ వ్యవస్థాపకులు, అణగారిన వర్గాలపోరాటయోధుడు మందకృష్ణ పిలుపుతో బిజెపిపార్టీ క్షేత్రస్థాయిలో దూసుకు పోతోందని, నరేంద్రమోడీ మీటింగ్ లతో బీఆరెస్, కాంగ్రెస్ లకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. ఈసారిఇబ్రహీంపట్నం లో బిజెపి జెండా ఎగురవేస్తామని,నోముల దయానంద్ గౌడ్ ని గెలిపించుకుంటామనితెలిపారు. అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నోపార్టీలకు మనం అవకాశం



ఇచ్చామని, మనదేశాన్ని విశ్వగురువుగా నిలిపిన నరేంద్ర మోదీనిబలపరిచేందుకు బీజేపీ ఓటు వేయాలనికోరారు. దేశంలో సమూల మార్పు కావాలంటేబిజెపినే గెలిపించుకోవాలన్నారు. తనకు ఓటువేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధికి మోడల్ గాతీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్‌యాదగిరి రెడ్డి, అర్జున్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, ఎంపిపికొప్పు సుకన్య భాషా, యాచారం మండల బిజెపిఅధ్యక్షులు తాండ్ర రవీందర్, సర్పంచ్ ముదిరెడ్డిశ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత జంగయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,గోగికార్ రమేష్, బాలవర్ధన్ రెడ్డి, నాగినియాదయ్య, వి కృష్ణ, శ్రీధర్ గౌడ్, అంబోజు జగదీష్,వన్నెవాడ రవీందర్ రెడ్డి, సాటు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంత కాలం ప్రజల వెంటే..

**-అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం -భాజపా,కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు**

**-రాజేంద్రనగర్ ?లో భారీ మెజార్టీతో గెలుస్తా -అభివృద్ధి చేశా..ఆశీర్వదించండి**

**-భాజపా,కాంగ్రెస్ చెప్పే దొంగ హామీలు నమ్మి మోసపోకండిఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 23):నా ఊపిరి ఉన్నంత వరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్,అత్తాపూర్ డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ వర్షంలో సైతం రోడ్ షో నిర్వహించారు .రాజేంద్రనగర్,వెంకటేశ్వర టెంపుల్,ఎక్సటెన్షన్ బుద్వేల్, బుద్వేల్ ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్, ఉప్పరపల్లి, ఏజీ కాలనీ, బీరప్ప దేవాలయం, శివరాంపల్లి, అత్తాపూర్ తదితర ప్రాంతాలలో రోడ్ షో చేపట్టారు .ఈ సందర్భంగా మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో నిరాజనం పలికారు. అంతకుముందు బుద్వేల్ బస్తీలో గౌడ సంఘం ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎవరెన్ని కుట్రలు పన్నిన రాజేంద్రనగర్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండేనని అన్నారు. కుల,మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించామన్నారు. నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఒక సేవకుడిగా ప్రజలకు కోసం పనిచేశానని చెప్పారు. తాను స్థానిక బిడ్డనని,అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని, నన్ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్,బీజేపీ నాయకుల మాటలు నమ్మి ఓటర్లు మోస పోవద్దన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ సర్కారు పనిచేస్తుందని,తాను ఇంతలా శ్రమించి రాజేంద్రనగర్ కు కొత్త రూపు తెస్తే.. ఇప్పుడు మరొకరొచ్చి ఇదంతా తానే చేశానని చెప్పుకుంటున్నారని ప్రకాష్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చూసి మోసపోవద్దని సూచించారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏమీ చేయలేదని విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని తాను అన్ని విధాలా అభివృద్ధి చేశానని, తనను మరోసారి గెలిస్తే మరింతగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. రాష్ట్రంలో పక్కా ప్లానింగ్?తో? అభివృద్ధి జరిగిందన్నారు. రాజేంద్రనగర్ లో ఎన్నో సమస్యలను పరిష్కరించానని ఆయన తెలిపారు. కాంగ్రెస్,బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇక్కడిలాంటి పథకాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. డిసెంబర్ 3వ తేదీ తర్వాత సన్నబియ్యం, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం ద్వారా రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ వారు చెప్పే హామీలు నమ్మి మోసపోవద్దు అని కోరి కోరి కాంగ్రెస్‌తో కర్ణాటక లాంటి కష్టాలను తెచ్చుకోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కరెంటు కోతలు లేవని ఎన్నో ఫ్లైఓవర్లు,అండర్ పాసు బ్రిడ్జిలు, ప్రతి కాలనీలో మెరుగైన రవాణా సదుపాయం కల్పించామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ



మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కెసిఆర్ కె దక్కిందని ప్రకాష్ గౌడ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ బిజెపి నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని,వాళ్ళు ఎన్నికలప్పుడే కనిపించి మాయమవుతారని తెలిపారు. ఎన్నికల సమయంలో మాయమాటలతో వచ్చే కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ ,పోరెడ్డి ధర్మారెడ్డి,పలుగు చెరువు మహేష్ ,సామ ఇంద్రపాల్ రెడ్డి,వనం శ్రీరామ్ రెడ్డి, కోలన్ సుభాష్ రెడ్డి, చెరుకు అమరేందర్,పడమటి శ్రీధర్ రెడ్డి,రఘు గౌడ్,బండారి శంకర్, హరిచరణ్ గౌడ్,మాదూరి ప్రభాకర్ రెడ్డి,రగడంపల్లి శ్రావణ్, ప్రొఫెసర్ కోరని రవిందర్,పెండ్యాల సాయి మాలిక్,కొత్త రాజశేఖర్ రెడ్డి,మజ్జిగ నరేష్ యాదవ్,పచ్చ శ్రీనివాస్,మిద్దెల సురేందర్ రెడ్డి,మిద్దెల సురేష్ రెడ్డి, జాలిగం చిత్తారి తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి కేఎల్ఆర్ ను గెలిపించండి

**శ్రీరామ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్23):హస్తం గుర్తుకు ఓటు వేసి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్. గురువారం ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని,మన మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డినీ గెలిపించాలని ఓటర్లను కోరారు.

## కాంగ్రెస్‌వి గ్యారంటీ మాటలు.. కేసీఆర్‌వి గాలి మాటలు'

- ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశమివ్వండి★
- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 23):కాంగ్రెస్ పార్టీ చెప్పేవి గ్యారంటీ మాటలని, కేసీఆర్‌వి గాలి మాటలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్) పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ బస్తీలో గడపగడపకు వెళ్లి గ్యారెంటీ కార్డులు పంచుతూ ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను గెలిపించాలని ఓటర్లను అన్యర్థినీచారు. ఈ సందర్భంగా కోరని దయానంద్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి అన్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు పరుస్తామన్నారు. రాష్ట్రం అప్పులపాలు కావటానికి కారణం దోపిడీ మనస్తత్వ పాలకులు ఉండటమే అన్నారు. సంపద కలిగిన తెలంగాణ నేడు అప్పుల పాలైందని విమర్శించారు. భాజపా, భారాస, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని, ఓట్ల చీలికకు ప్రయత్నిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,మరో పదిరోజుల్లో రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పవర్ కట్ చేస్తారని పేర్కొన్నారు.

## దేశంలో రామమందిరం-రాష్ట్రంలో రామరాజ్యం

- శ్రీరామ కాలనీ లో బిజెపి రోడ్ షో
- ముఖ్య అతిథులుగా గోవా ఎమ్మెల్యే, కర్ణాటక ఎమ్మెల్సీ





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్23):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో రామ మందిరం కడుతున్నారని, రాష్ట్రం లో రామరాజ్యం రానున్నదని జల్ పల్లి బిజెపి నాయకులు అన్నారు. బుధవారం రాత్రి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో జల్ పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కపిల్ గౌడ్, కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాంత్ కుమార్ ఆధ్వర్యంలో మహేశ్వరం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందెలా శ్రీరాములుకి మద్దతుగా, కాలనీలో రోడ్ షో తో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోవా ఎమ్మెల్యే కేదార్ నాయక్,కర్ణాటక ఎమ్మెల్సీ నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీరామ మందిరం నిర్మించడం గొప్ప విశేషమని, అందుకు నిదర్శనంగా రాష్ట్రంలో ప్రజలందరూ బిజెపినీ గెలిపించి రామరాజ్యం తీసుకురావాలని అన్నారు. శ్రీరామ కాలనీలోని ప్రతి ఒక్కరూ కమలం పువ్వుకు ఓటేసి మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి,బిజెవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# కంకర పర్చారు.. రోడ్డు నిర్మాణం మరిచారు..!

▶▶ మండల కేంద్రానికి అతిసమీపంలోని గ్రామస్థులు, విద్యార్థులకు నిత్యం తప్పని ఇక్కట్లు ▶▶ రహదారి అసంపూర్తి పనులను పట్టించుకోని అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు ▶▶ అభివృద్ధి అంటే ఇదేనా అంటూ అధికారపార్టీపై మండిపడుతున్న నర్సప్పగూడ గ్రామస్థులు





నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): నందిగామ మండల కేంద్రానికి 4కిలోమీటర్ల దూరంలోని గ్రామానికి ఏర్పాటుచేసిన రహదారిలో కంకర పర్చి బిటి నిర్మాణం గురించి సంబంధితశాఖల అధికారులు పట్టించుకోకపోవంతో ఆ రమదారిపై రాకపోకలకు ప్రజలు, వ్యాపారులు, వాహనదారులతో పాటు పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి కంకరపర్చిన రహదారిపై రాకపోకలకు అవస్థలు పడుతున్న ఆ గ్రామస్థుల దుస్థితిని పట్టించుకునే నాథుడే కరువైనట్లు స్థానికులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే..నందిగామ మండల కేంద్రం నుండి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సప్పగూడ గ్రామరహదారిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడానికి ఆదర బాదరగా ఆ రోడ్డును తవ్వి కంకరపరిచి రోజులు గడుస్తున్నా నేటికి ఆ రోడ్డును బిటిగా మార్చకపోవడంతో నిత్యం నర్సప్పగూడ నుండి జాతీయరహదారిపైకి చేరుకొని అక్కడినుండి షాద్‌నగర్ , హైద్రాబాద్, శంషాబాద్ పట్టణాల్లోని పాఠశాలలు, కాళాశాలలకు వెళ్లాలంటే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సైతం కంకరపర్చిన రహదారి మూలంగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార ఆర్భాటంలో భాగంగా అధికార బిఆర్‌ఎస్‌కు చెందిన నాయకులు తమ ప్రభుత్వం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని చెప్పుకుంటున్నప్పటికి మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని నర్సప్పగూడ రహదారి దుస్థితి వారికి గుర్తుకు రాకపోవడం విడ్డూరంగా వుందని వాపోతున్నారు. షాద్ నగర్ నియోజకవర్గం నుండి నర్సప్పగూడ గ్రామానికి 12 కిలోమీటర్ల దూరం ఉండగా కంకరపర్చిన రోడ్డు మూలంగా తమ గ్రామానికి బస్సు రాకపోవడం శోచనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.అంతేగాకుండ అభివృద్ధి మాట అటుంచి ఇలాంటి దుస్థితి నందిగామ మండలంలో వివిధ గ్రామాలలో నెలకొందని,అధికార పార్టీ నాయకులు ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడం మాని వాస్తవాలు గుర్తించాలని వారు కోరుతున్నారు. మా గ్రామానికి రోడ్డు వేయకపోయినా పర్వాలేదు గాని కనీసం ఆర్టీసీ బస్సులైనా వేయించండని బిఆర్ఎస్ నాయకులకు నర్సప్పగూడ గ్రామస్థులు హితవుపలుకుతున్నారు.

# సక్సెస్ అయినా ప్రజా ఆశీర్వాద సభ

-వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చి ప్రభంజనం -గులాబీ సైన్యానికి ధన్యవాదాలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి









బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 23); వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చి విజయవంతం చేసిన గులాబీ సైన్యానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చి మహేశ్వరం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అంకణాలకు మించి స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసిన గులాబీ సైన్యానికి, ఎంపీపీలు జడ్పీటిసిలు కార్పొరేటర్లు కౌన్సిలర్లు పార్టీ డివిజన్ కార్పొరేషన్ మునిసిపాలిటీలు మండల గ్రామ కమిటీలు అధ్యక్షులు కార్యవర్గాలు అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సొసైటీ మార్కెట్ రైతుబంధు చైర్మన్లు అధ్యక్షులు డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. వర్షాన్ని సైతం పట్టించుకోకుండా వచ్చి చివరివరకు ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ముఖ్యంగా మహిళలకు వృద్ధులకు యువతకు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్ గులాబీ దండు, శ్రీపాల్ రెడ్డి గులాబీ సైన్యం, ముత్యాల కృష్ణ గులాబి సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కౌన్సిలర్ బుచ్చి రెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ :సబ్బండ వర్గాల సంక్షేమం కోసం బిఅర్ఎస్ ప్రభుత్వం కృాఎషి చేస్తోందని, సీఎం కేసీఅర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడినప్పటినుంచి సబ్బండ వర్గాలను అర్ధికంగా బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారని కౌన్సిలర్ బుచ్చి రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కె.పి. వివేకానందకు మద్దతుగా దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట ఇందిరమ్మ కాలనీ 19వ వార్డులో కౌన్సిలర్ బుచ్చి రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కాలనీలో చేపట్టిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది. కారు గుర్తుకు ఓటు వేసి వివేకానందని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## కార్మికుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి ఎమ్మెల్యే కేపీ వివేకానంద





జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరంగా శ్రమిస్తోందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గురువారం జీడిమెట్లలోని హమాలీ వర్కర్స్ యూనియన్ వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతో హయాంలో కార్మికుల, కర్షకుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి చేస్తామని తెలిపారు. సంక్షేమాన్ని, అభివృాఎద్ధిని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మణ్, హమాలి సంఘ సభ్యులు బీరప్ప, స్వామి, దేవదానం, సుంకి రెడ్డి, దుర్గా నాయక్, భాష, అశోక్ రెడ్డి, దుర్గయ్య, బీరయ్య పాల్గొన్నారు.

## లెక్సస్ డిజైన్ అవార్డ్ ఇండియా 2024కి అద్భుతమైన స్పందన

**ఆరు విభిన్న రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డుల ప్రధానం**

సోమాజిగూడా/మేజర్ న్యూస్:ఇండియా, 23 నవంబర్ 2023 లెక్సస్ ఇండియా డిజైన్ అవార్డ్స ఇండియా 2024 అసాధారణమైన ప్రతిస్పందనను పొందుతుంది అని నిర్వాహకులు తెలిపారు మంచి రేపటి కోసం రూపకల్పన చేయాలనే వారి దృాఎష్టిని పెంపొందించడం ద్వారా కొంతమంది గొప్ప వ్యక్తుల ను గుర్తించ గలిగామని నిర్వాహకులు తెలిపారు. గత సంవత్సరం కంటే మెరుగైన ఎంట్రీ లు అందాయని తెలిపారు.ప్రపంచ వేదికగా, లెక్సస్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక డిజైన్ పోటీ, మెరుగైన భవిష్యత్తు యొక్క సారాంశంతో ప్రతిధ్వనించే వినూత్న మరియు స్థిరమైన పరిష్కారాలను వ్యక్తీకరించడానికి డిజైన్ నిపుణులకు ఒక నూతన మార్గా న్వేషనకి దారి చూపుతుందన్నారు. అవార్డుల ను గ్రహించేందుకుఆరు విభిన్న డిజైన్ కేటగిరీలు – కాన్సెప్ట్, ఇండస్ట్రియల్, టెక్స్టైల్, ఫర్నీచర్, బిల్ట్ ఎన్విరాన్మెంట్ మరియు టెక్ – పోటీ ఎంట్రీల ప్రవాహాన్ని చవిచూసింది, పారిశ్రామిక డిజైన్ అత్యధిక సమర్పణలను పొందింది, ఫర్నిచర్ డిజైన్ దగ్గరగా ఉంది. ముఖ్యంగా, లెక్సస్ డిజైన్ అవార్డ్స వినూత్న దృాఎక్కోణాలు మరియు మార్గదర్శక డిజైన్లను ప్రదర్శిస్తూ అభివృాఎద్ధి చెందుతున్న డిజైన్ స్టూడియోలు మరియు అనుభవజ్ఞులైన నిపుణులను ఆకర్షించేందుకు దోహదపడుతుంది అన్నారు.

# జనసేన అభ్యర్థి గెలుపు కోసం



పూర్తిస్థాయిలో ప్రచారం చేస్తున్న షేక్ షాజహాన్



కె పి హెచ్ బీ కాలనీ మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మిత్రపక్షాల అభ్యర్థి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలువు కోసం భారతీయ జనతా పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ నిరంతరం ప్రచారం చేస్తున్నారు. సభలు, సమావేశాలు, నిర్వహిస్తూ ర్యాలీలు, విలేకరుల సమావేశాలు, ఇంటింటికి ప్రచారం, రోడ్ షోలో పాల్గొంటూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. షేక్ షాజహాన్ ప్రచారానికి ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా షేక్ షాజహాన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మద్దతునిచ్చిన మిత్రపక్షాల అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మంచికి మారుపేరు మంచినీ ఆస్వాదించే మంచితనం పరుల మేలుకోరే అజాతశత్రువు అని కొనియాడారు ప్రేమ్ కుమార్ గెలుపొందితే కూకట్ పల్లి నియోజకవర్గం అభివృాఎద్ధి కృాఎషి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

# కెసిఆర్ కుటుంబ పరిపాలనకు చామర గీతం పాడాలి

**-ఆదిభట్లలో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం**

**-ఒకటో వార్డు కౌన్సిలర్ నల్లవోలు లావణ్యా పాండురంగారెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 23)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పరిపాలన కు చమర గీతం పాడాలని ఆదిభట్ల మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి అన్నారు. గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి గెలువు కోసం జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వంలో పేద ప్రజలు నిరుపేదలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. దళితులకు దళిత బంధు రాలేదన్నారు. ఊరికి ఒక్కటి దళిత బంధుమిచ్చి దళితులను మోసం చేసిన కేసీఆర్ను ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. ప్రజల వ్యతిరేకతతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజలే గెలువు ఖాయమని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మంచి రెడ్డి రోడ్ షో

**-కెసిఆర్ ప్రభుత్వం లో మున్సిపాలిటీలు అభివృద్ధి -ఆదరించి ఓటు వేస్తే ..సైనికుడిగా పని చేస్తాను**

**-ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాను -ఇతర పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు -కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 23) ; ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం అనంతరం ప్రతి వార్డు లో అభివృాఎద్ధి పనులపై ఎమ్మెల్యే మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఏర్పడిందన్నారు. ప్రభుత్వం సహకారంతో అభివృాఎద్ధి చేశామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు. డ్రైనేజీ పనులు. స్ట్రీట్ రైట్లు .డబల్ రోడ్డు వేశామన్నారు. 60 కోట్ల నిధులతో అంబేద్కర్ చౌరస్తా నుండి పోల్కంపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్లు వేస్తున్నామని మున్సిపాలిటీలో ప్రజలకు హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నుండి మంచాల రోడ్డు డబుల్ రోడ్ వేశామన్నారు. ఇబ్రహీంపట్నం నుండి రాయపోల్ దండు మైలారం వరకు డబుల్ రోడ్లు వేయడంలో రైతుల భూములకు ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పథంలో నడిపించాను అని ప్రతిపక్షాలకు సవాలు విసిరారు. ఇతర పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని ఎమ్మెల్యే విమర్శించారు. నియోజకవర్గంలో ఏదైనా అభివృాఎద్ధి జరిగిందంటే ఎమ్మెల్యే కిషన్ రెడ్డి అని ప్రజలు కోరుతున్నారని అన్నారు. మున్సిపాలిటీలో ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి. సీఎం రిలీఫ్ ఫండ్. కెసిఆర్ కిట్టు. అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్న అన్నారు. ప్రతిపక్షాల అభ్యర్థులు ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పి ఓట్లు వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. అలాంటి మాటలు ప్రజలు వింటే నష్టపోయేది ప్రజలేనని సభలో తెలియజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మున్సిపల్ ప్రజలు గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నీటి మూటలేనని ఎద్దేవ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి. కౌన్సిలర్లు మంద సుధాకర్. యాచారం సుజాత రవీందర్. నీలం శ్వేత. సుల్తాన్ భాయ్. భర్త





కి జగన్. కొండ్రు ప్రవీణ్. మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి టిల్లు. మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేణు. అల్వాల్ వెంకట్ రెడ్డి. కొండ్రు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# లేమామిడిలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగుతుంది

★కాంగ్రెస్ పార్టీని గెలిపించండి, ఆశీర్వదించండి

★గ్రామంలో ముఖ్య నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీలోకి పోయిన కార్యకర్తలు ఓటర్లు కాంగ్రెస్ పార్టీ వైపే..!



కేశంపేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 23) :ఎన్నికల ప్రచారంలో భాగంగా కేశంపేట్ మండల పరిధిలోని లే మామిడి గ్రామంలో ప్రచార కార్యక్రమ ము జోరుగా సాగుతుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు గ్రామంలో ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. ఊరురా బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారని మద్యంపై దృాఎష్టి పెట్టి ప్రజలను ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఉప్పు పప్పు నూనె గ్యాస్ ధరలు పెరిగితే కెసిఆర్ నోరు మెదపడని కేంద్రానికి తొత్తుగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ఇంటికో ఉద్యోగం రాలేదని నిరుద్యోగ భృాఎతి 3000 రాలేదని విమర్శించారు. చెప్పిన రుణమాఫీ జరగలేదని కేజీ నుండి పీజీ వరకు విద్య అందలేదని దళితులకు మూడెకరాలు భూమీ ఏమీ ఒరగబెట్టలేదని, నోరు తెరిస్తే అన్ని అబద్ధాలేనని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు తప్ప డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు రాలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి మళ్ళీ ఓటు వేస్తే నాశనం అయిపోతామని అన్నారు. అభివృాఎద్ధిపై ప్రశ్నిస్తే, అక్రమాలపై నిలదీస్తే పోలీసులను అడ్డం పెట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు లేవని ఫీజు రియంబర్స్మెంట్ లేవని ఆరోగ్యశ్రీ చెల్లడం లేదని ఇంత పొడవు మాట్లాడే నాయకులు ఇప్పుడు గ్రామ ప్రజలకు ఏమి చెబుతారని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ నాయకులను మళ్లీ నమ్మొద్దని ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరికి ఓపికతో చెప్పుతూ గ్రామం మొత్తం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ప్రకాష్ గౌడ్, టి కిషన్ ,ఆంజనేయులు, వెలుగు నరసింహులు ,పాండు, చాకలివెంకటయ్య ,శేఖర్, కుమార్, టి ఆంజనేయులు, సడక్ ,వడ్డే రాములు,కాంగస్ పార్టీ నాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 25న ఆమనగల్లుకు ఖర్గే ,రేవంత్ రాక





ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 23 ఈ నెల 25వ తేదీన ఆమనగల్లు పట్టణానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి లు విచ్చేస్తున్నట్లు ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి చెప్పారు. అందుకోసం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు కోసం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం సభ స్థలి ఏర్పాట్లను ఆయన పరిశీలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమనగల్లు పట్టణంలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా నిర్వహించే బహిరంగ సభలో వారు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, 85 స్థానాలకు పైగా గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని చెప్పారు. రాహుల్ జోడో యాత్ర తో దేశంలో కాంగ్రెస్ జోష్ పెరిగిందని, దాంతో కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కుటుంబ పాలనకు విసిగి వేసారిన ప్రజలు ఆ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని ఆయన చెప్పారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అన్ని వర్గాలు అభివృాఎద్ధి చెందుతాయని ప్రజల్లో విశ్వాసం పెరిగి పార్టీ విజయానికి దోహ దపడుతుందని ఆయన వివరించారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అందుకు నిదర్శనం కల్వకుర్తి బహిరంగ సభలో కెసిఆర్ మాట్లాడిన తీరే ఉదాహరణ అని ఆయన చెప్పారు. కల్వకుర్తి సభలో కెసిఆర్ ప్రసంగం పస లేకపోవడం రాష్ట్రంలో, కల్వకుర్తి నియోజకవర్గంలో 9 ఏళ్ల పాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేక పరోక్షంగా బిఆర్ఎస్ ఓడిపోతుందని సీఎం కేసీఆర్ అంగీకరించారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఒకే ప్రాంత అభివృాఎద్ధికి ప్రాధాన్యత ఇచ్చి కల్వకుర్తి ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని కాంగ్రెస్ పార్టీ విజయాన్ని నియోజకవర్గ అభివృాఎద్ధిని కాంక్షించే పార్టీ శ్రేణులతో పాటు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి బి ఎం సందీప్, కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మునీర్, టిపిసిసి అధికార ప్రతినిధి, నాగర్ కర్నూలు జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి జగన్ వస్పుల జంగయ్య గుర్రం కేశవులు అర్జున్ రెడ్డి కృాఎష్ణా నాయక్ శ్రీను శిరీష్ ఖాదర్ ఖాద్రి భగవాన్ రెడ్డి బాబా శ్రీశైలం శ్రీకాంత్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలఆధరాభిమానాలతో షాద్‌నగర్‌లో వీర్లపల్లి ఘన విజయం తథ్యాం

**– కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి సిద్ధార్థరెడ్డి**



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పరితపిస్తూ ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్యెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు అన్నివర్గాల అండదండలు చేకూరి 15వేల ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించడం తథ్యమని కొత్తూర్ మండల ం పెంజర్ల కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి సిద్ధార్థరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఏ గ్రామానికి వెళ్ళినా కాంగ్రెస్‌కు బ్రహ మరధం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెంజర్ల గ్రామంలో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటువేసి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని సిద్ధార్థరెడ్డి కోరారు.